AKANDA BHOOMI  RNI : TGTEL/25/A3217

# అఖండ భూమి

ఎడిటర్ : యం. ఈశ్వరయ్య  సంచలన దినపత్రిక

సంపుటి : 01  సంచిక : 12  ఎడిటర్ : ఈశ్వరయ్య  పేజీలు : 08,  ఆదివారం 29-10-2025  సెల్ : 9440912389, 9490315559  వెల రూ. 2 రూ/

Published From kurnool : Circulated at Srikakulam,VishakaPatanam,Vijayanagaram, East Godavari, West Godavari, Krishna, Guntur, Prakasam, Nellore, Chittoor, Kurnool,




వికాసానికి, వినాశనానికి మధ్య పోరు..
బీహార్ ఎన్నికల ప్రచారంలో జేపీ నడ్డా



2030 నాటికి అదే లక్ష్యం!..
మంత్రి శ్రీధర్ బాబు

# రాజ్యాంగ విరుద్ధమైనా.. 'మళ్లీ నేనే!'



'మూడోసారి పోటీ చేయడం నాకు ఇష్టమే. నా వద్ద అత్యుత్తమ నెంబర్లు ఉన్నాయి"

"ఇంకా ఆ విషయంపై నిజంగా ఆలోచించలేదు"

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్(79) తన మనసులోని మాట బయటపెట్టారా?. ముచ్చటగా మూడోసారి అధ్యక్ష పదవికి పోటీ పడాలనుకుంటున్నారా?. జపాన్ పర్యటనకు ముందు ఆయన చేసిన వ్యాఖ్యల ఆంతర్యం అదేనంటూ చర్చ నడుస్తోంది ఇప్పుడు. మిగతా 2లో

# ఫ్లుటోనియం ఒప్పందం రద్దు

2016 లో ఒబామా హయాంలోనే ఈ ఒప్పందం నిలిపివేసిన పుతిన్

తాజాగా ఈ ఒప్పందాన్ని శాశ్వతంగా రద్దు చేస్తూ సంతకం

ఉక్రెయిన్ తో యుద్ధం విషయంలో పుతిన్ పై ట్రంప్ ఆగ్రహం



అగ్రరాజ్యం అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కు రష్యా ప్రెసిడెంట్ వ్లాదిమిర్ పుతిన్ గట్టి షాకిచ్చారు. ఉక్రెయిన్ తో యుద్ధాన్ని ఆపేయాలన్న తన సూచనను పెడచెవిన పెట్టాడని పుతిన్ పై ట్రంప్ ఇప్పటికే ఆగ్రహంగా ఉన్నారు. ఈ క్రమంలోనే అమెరికాతో గతంలో రష్యా కుదుర్చుకున్న ఫ్లుటోనియం మిగతా 2లో

## ప్రజలు సంయమనం పాటించాలి



- కరీంనగర్ జిల్లా గంగాధర మండల పరిధిలోని కురిక్యాల ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థినులపై లైంగిక వేధింపుల ఘటపై తాజాగా కేంద్ర మంత్రి బండి సంజయ్ స్పందించారు.
- లైంగిక వేధింపుల ఘటనపై ప్రధానోపాధ్యాయుడు, సిబ్బంది పాత్రపై పోలీసుల విచారణ కొనసాగుతోందని అన్నారు.
- ఇప్పటికే ప్రధాన నిందితుడు అటెండర్ యాకూబ్ బాషా పై పోక్సో కేసు నమోదైందని, ఈ మొత్తం వ్యవహారం అందరి నిర్లక్ష్యం ఉందన్నారు. మిగతా 2లో

# ఆదిలాబాద్‌కు ప్రాణాళికలు రూపొందించండి

**కాళేశ్వరం బ్యారేజీల రిపేర్లపై సీఎం రేవంత్ రెడ్డి కీలక ఆదేశాలు**

**సీఆర్ పాటిల్ లేఖపై చర్చ..**

**సాగు, తాగు నీరు అందించాలి**

**సుందిళ్ల, అన్నారం, మేడిగడ్డ బ్యారేజీల పరిస్థితిపైనా సీఎం చర్చించారు**

**పూర్తిస్థాయి నివేదికలను తయారు చేయాలి**

సుందిళ్ల, అన్నారం, మేడిగడ్డ బ్యారేజీల మరమ్మతులకు సంబంధిత ఏజెన్సీలే బాధ్యత వహించేలా చూడాలని, వీటి రిపేర్ల కోసం అవసరమైన ప్రణాళికలు సిద్ధం చేయాలని అధికారులను సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు.

నీటిపారుదల శాఖపై సీఎం రేవంత్ రెడ్డి సమీక్ష నిర్వహించారు.

ఈ రివ్యూ మీటింగ్ లో మంత్రి ఉత్తమ్, సీఎం ప్రిన్సిపల్ సెక్రటరీ శేషాద్రి, సెక్రటరీ మాణిక్‌రాజ్, నీటిపారుదలశాఖ ఉన్నతాధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఇటీవల సీఎం రేవంత్ రెడ్డికి కేంద్ర మంత్రి సీఆర్ పాటిల్ పంపిన లేఖపై ఉన్నతాధికారులతో సీఎం సమీక్షించారు.

లేఖలో ప్రస్తావించిన అంశాలను అధికారులకు వివరించిన రేవంత్ రెడ్డి వాటిపై ఏ విధంగా ముందుకెళ్లాలనే అంశంపై అధికారులకు పలు సూచనలు చేశారు.

లేఖలో పేర్కొన్న ప్రాజెక్టులకు సంబంధించి ప్రాజెక్టువారీగా విశ్లేషణలు చేసి పూర్తిస్థాయి నివేదికలను తయారు చేయాలని అధికారులను ఆదేశించారు.




ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాకు సాగు నీరు, తాగు నీరు అందించేందుకు ప్రణాళికలు రూపొందించాలని, ఇందుకు పాత పనులను ఉపయోగించుకుంటూ ముందుకు వెళ్లేందుకు అంచనాలను తయారు చేయాలని సూచించారు. సుందిళ్లను రిపేర్ చేసి వినియోగంలోకి తీసుకొచ్చి శ్రీపాద ఎల్లంపల్లికి నీటిని తెచ్చేందుకు అవసరమైన ప్రణాళికలు, అంచనాలు సిద్ధం చేయాలని ఆదేశించారు.

సుందిళ్ల, అన్నారం, మేడిగడ్డ బ్యారేజీల మరమ్మతులకు సంబంధిత ఏజెన్సీలే బాధ్యత వహించేలా చూడాలని, వీటి రిపేర్ల కోసం అవసరమైన ప్రణాళికలు సిద్ధం చేయాలని అధికారులను మిగతా 2లో

# నిర్వాసిత రైతులకు ఎకరాకు రూ. 25 లక్షలు ఇవ్వాలి

ఉద్దండాపూర్ నిర్వాసిత రైతులకు ఎకరాకు రూ. 25 లక్షలు ఇవ్వాలని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత డిమాండ్ చేశారు

పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టులో భాగమైన ఉద్దండాపూర్ రిజర్వాయర్ ను ఆమె సందర్శించారు.


భూ నిర్వాసితులకు ఏ రోజు ప్రభుత్వం పరిహారం చెల్లిస్తుందో ఆనాటి రేటు కట్టి ఇవ్వాలని చెప్పారు.

2021 నాటికే కటాఫ్ పెట్టటం సరికాదని.. పరిహారం ఇచ్చే నాటికి 18 ఏళ్లు నిండిన వారందరికీ ఇవ్వాల్సిందేనని అన్నారు.



ఉద్దండాపూర్ నిర్వాసిత రైతులకు ఎకరాకు రూ. 25 లక్షలు ఇవ్వాలని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత డిమాండ్ చేశారు. పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టులో భాగమైన ఉద్దండాపూర్ రిజర్వాయర్ ను ఆమె సందర్శించారు. ఈ సందర్భంగా ఉద్దండపూర్ నిర్వాసిత రైతులతో ఏర్పాటు చేసిన సమావేశంలో కవిత పాల్గొని మాట్లాడారు. భూ నిర్వాసితులకు ఏ రోజు ప్రభుత్వం పరిహారం చెల్లిస్తుందో ఆనాటి రేటు కట్టి ఇవ్వాలని చెప్పారు. 2021 నాటికే కటాఫ్ పెట్టటం సరికాదని.. మిగతా 2లో

## డిజిటల్ అరెస్ట్.. పౌరులపాలిట పెనుముప్పు




- వేగంగా అందుబాటులోకి వస్తున్న సాంకేతికత పోలీసింగ్ రూపురేఖల్నే మార్చివేస్తోందని రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము తెలిపారు
- ప్రస్తుతం డిజిటల్ అరెస్ట్ నేరాలు పౌరులకు అత్యంత ప్రమాదకరమైనవిగా తయారయ్యాయని ఆందోళన వ్యక్తం చేశారు. మిగతా 2లో

# టిక్కెట్లు దొరకడం అసాధ్యంగా మారింది.

**12,000 ప్రత్యేక రైళ్లు ఎక్కడ.**

పండుగల సీజన్‌లో రైళ్ల ఏర్పాట్లపై కేంద్రాన్ని కాంగ్రెస్ సీనియర్ నేత రాహుల్ గాంధీ ఘాటుగా విమర్శించారు.

ముఖ్యంగా ఛత్ పండుగ కోసం బిహార్‌కు వెళ్లే వలస కార్మికులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను ఆయన ప్రస్తావించారు.



# భూతద్దంతో వెదికినా అవి కనిపించరాదు

**'స్థానికం'లో ప్రతిపక్షాలను తుడిచిపెట్టండి**

మహారాష్ట్ర బీజేపీ శ్రేణులకు అమిత్ షా పిలుపు

అందుకోసమే లాలూ, సోనియా ఆరాటం

త్వరలో మహారాష్ట్రలోని స్థానిక సంస్థలకు జరగనున్న ఎన్నికల్లో ప్రతిపక్షాన్ని పూర్తిగా తుడిచిపెట్టేయాలని బీజేపీ శ్రేణులకు హోం మంత్రి అమిత్ షా పిలుపునిచ్చారు



## పత్తి రైతులు అప్రమత్తంగా ఉండాలి



- 'మొంథా' తుఫాన్ నేపథ్యంలో రాష్ట్ర వ్యాప్తంగా పత్తి రైతులు అప్రమత్తంగా ఉండాలని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు అన్నారు.
- పత్తి తేమ శాతం 20 వరకు ఉన్నప్పటికీ కొనుగోలు చేయాలని తాము కేంద్ర జౌళి శాఖ మంత్రి గిరిరాజ్ సింగ్ చౌహాన్ కు విజ్ఞప్తి చేశామన్నారు.

'మొంథా' తుఫాన్ నేపథ్యంలో రాష్ట్ర వ్యాప్తంగా పత్తి రైతులు అప్రమత్తంగా ఉండాలని వ్యవసాయ శాఖ మంత్రి మిగతా 2లో

# హరీశ్ రావు తండ్రి తన్నీరు సత్యనారాయణ కన్నుమూత

**కారును పోలిన గుర్తులు కాంగ్రెస్ వ్యూహమే: హరీశ్ రావు**

**హరీశ్‌రావు ఇంట తీవ్ర విషాదం..**

మాజీ మంత్రి, బీఆర్ఎస్ ముఖ్య నేత హరీశ్‌రావు ఇంట తీవ్ర విషాదం చోటుచేసుకుంది. ఆయన తండ్రి తన్నీరు సత్యనారాయణ )కన్నుమూశారు.

బీఆర్ఎస్ మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్‌రావు ఇంట తీవ్ర విషాదం చోటుచేసుకుంది.

ఆయన తండ్రి తన్నీరు సత్యనారాయణ వేకువజామున కన్నుమూశారు. ఆయన మృతితో హరీశ్ రావు కుటుంబంలో, బీఆర్ఎస్ శ్రేణుల్లోనూ విషాద ఛాయలు అలుముకున్నాయి.

సత్యనారాయణ పార్థివదేహాన్ని హైదరాబాద్‌లోని ఆయన నివాసమైన క్రిన్స్ విల్లాస్‌లో కుటుంబ సభ్యులు, బంధువులు, శ్రేయోభిలాషుల సందర్శనార్థం ఉంచారు.

ఈ విషయం తెలియగానే పలువురు బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, ఇతర రాజకీయ ప్రముఖులు ఆయన నివాసానికి చేరుకుని సత్యనారాయణ భౌతికకాయానికి నివాళులర్పిస్తున్నారు.

బీఆర్ఎస్ మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్‌రావు ఇంట తీవ్ర విషాదం చోటుచేసుకుంది. ఆయన తండ్రి తన్నీరు సత్యనారాయణ వేకువజామున కన్నుమూశారు. ఆయన మృతితో హరీశ్ రావు కుటుంబంలో, బీఆర్ఎస్ శ్రేణుల్లోనూ విషాద ఛాయలు అలుముకున్నాయి.



మాజీ సీఎం, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ , మాజీ మంత్రి కేటీఆర్ , బీఆర్ఎస్ ముఖ్య నేతలు దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఇతర పార్టీల నేతలు, రాజకీయ ప్రముఖులు సంతాపం తెలియజేస్తున్నారు. అయితే, హైదరాబాద్ కోకాపేట్‌లోని హరీశ్‌రావు స్వగృహం క్రిన్స్ విల్లాస్‌లో సత్యనారాయణ పార్థివ దేహాన్ని సందర్శనార్థం ఉంచారు.

సత్యనారాయణ పార్థివదేహాన్ని హైదరాబాద్‌లోని ఆయన నివాసమైన క్రిన్స్ విల్లాస్‌లో కుటుంబ సభ్యులు, మిగతా 2లో

# కవిత, రేవంత్ రెడ్డి బిజినెస్ పార్ట్‌నర్లు



- రేవంత్ రెడ్డి డైరెక్షన్‌లోనే కవిత నడుస్తున్నారన్న అర్వింద్
- కవిత చేపట్టిన 'జనం బాట' యాత్ర తీహార్ జైలుకు వెళ్తుందని వ్యాఖ్య
- ఎమ్మెల్సీ పదవికి కవిత రాజీనామాను ఆమోదించాలని డిమాండ్

ఎమ్మెల్సీ కవితపై బీజేపీ ఎంపీ ధర్మపురి అర్వింద్ తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మిగతా 2లో

# బోరబండలో సునీత గెలుపు కోసం ప్రచారం చేసిన బూడిద





**ఆలేరు అక్టోబర్ 28. (అఖండభూమి న్యూస్):** నవంబర్ 11న హైదరాబాదులోని జూబ్లీహిల్స్ అసెంబ్లీ నియోజకవర్గానికి జరగనున్న ఉప ఎన్నికలో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి మాగంటి సునీత గోపీనాథ్ గెలుపును కాంక్షిస్తూ ఆలేరు మాజీ ఎమ్మెల్యే, బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బూడిద బిక్షమయ్య గౌడ్ మంగళవారం నాడు జూబ్లీహిల్స్ నియోజకవర్గం పరిధిలోని బోరబండ డివిజన్లోని ఏకర్ సెక్షన్ కాలనీలో ఇంటింటికి వెళ్లి సునీత కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని ప్రజలను కోరారు. ఈ సందర్భంగా ఆయన రాష్ట్ర ప్రభుత్వ విధానాలపై విరుచుకుపడ్డారు. ఈ కార్యక్రమంలో ఆలేరు మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు గంగుల శ్రీనివాస్ యాదవ్, పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు...

# శ్రీ లక్ష్మీ వీరనార స్వామి ఆలయంలో సామూహిక సత్యనారాయణ వ్రతాలు నిర్వహించిన మహిళలు




**ఆలేరు అక్టోబర్ 28. (అఖండభూమి న్యూస్):** కార్తీక మాసం పర్వదినం సందర్భంగా యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలంలోని కొలనుపాక గ్రామంలో గల శ్రీ లక్ష్మీ వీరనారాయణ స్వామి ఆలయ ప్రాంగణంలో మంగళవారం నాడు వేద పండితులు పాండురంగ శాస్త్రి, సుబ్రహ్మణ్య శాస్త్రిల ఆధ్వర్యంలో నిర్వహించిన శ్రీ సత్యనారాయణ స్వామి సామూహిక వ్రతం అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సిద్ధాంతి సుబ్రహ్మణ్య శాస్త్రి మాట్లాడుతూ అన్నవరంలో సత్యనారాయణ స్వామి, పులను పాకలోని వీరనారాయణ స్వామి ఇద్దరు ఒకే స్వాములు అని చెప్పారు. భక్తులు ప్రసన్న, పెద్ద లక్ష్మీలు మాట్లాడుతూ సామూహికంగా సత్యనారాయణ స్వామి వ్రతాన్ని ఆచరించడం ఎంతో ఆనందంగా ఉందని అన్నారు. గ్రామంలోని రైతుల పాడిపంటలు సుభిక్షంగా పండి, ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని భగవంతుని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో భక్తులు కవిత, శిరీష, లావణ్య, లలిత, సుమ, అరుణ, చండీశ్వర్, శ్రీనివాస్, నరసింహులు, తదితరులు పాల్గొన్నారు.....

# నేడు సబ్ డివిజన్ పోలీస్ ఆధ్వర్యంలో మెగా రక్తదాన శిబిరం



**బెల్లంపల్లి అక్టోబర్ 28 (అఖండ భూమి న్యూస్):** మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి పట్టణంలోని పద్మశాలి భవన్ లో నేడు మెగా రక్తదాన శిబిరాన్ని సబ్ డివిజన్ పోలీసుల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నమని వన్టౌన్ సిఐ శ్రీనివాస్ రావు తెలిపినారు.ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ...పోలీస్ అమరవీరుల వారోత్సవాలల్లో భాగంగా వారి ఆత్మ బలిదానాలను స్మరించుకుంటూ నేడు ఉదయం 9:00 గంటలకు బెల్లంపల్లి పట్టణంలోని పద్మశాలి భవన్ లో బెల్లంపల్లి సబడివిజన్ పోలీసు వారిచే రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేస్తున్నట్టు అయన తెలిపారు.ఇట్టి రక్తదాన శిబిరంలో బెల్లంపల్లి పట్టణ ప్రజలు,యువత ఉద్యోగులు,తదితరులు అధిక సంఖ్యలో పాల్గొని ఇట్టి కార్యక్రమాన్ని విజయవంతం చేయవలసిందిగా వారు కోరుకున్నారు.

# విద్యార్థులకు పరీక్ష ప్యాడ్ లను పంపిణీ చేసిన మంగ





**యాదగిరిగుట్ట అక్టోబర్ 28.(అఖండభూమి న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట మండలంలోని మల్లాపూర్ గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యను అభ్యసిస్తున్న విద్యార్థులకు ఆలేరు నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు మంగ కిరణ్ కుమార్ పరీక్ష ప్యాడ్ లను పంపిణీ చేశారు. అనంతరం గత పదవతరగతి పరీక్షలలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులను శాలువాలతో సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు విద్యాపట్ల మక్కువ చూపించి, ఉన్నత సనలకు చేసుకోవాలని పిలుపునిచ్చారు. చదివిన పాఠశాల, జన్మనిచ్చిన తల్లితండ్రులకు, అధ్యాపకులకు, గ్రామానికి పేరు ప్రతిష్టలు తీసుకురావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, పాఠశాల అధ్యాపకులు, తదితరులు పాల్గొన్నారు....

# నవీన్ యాదవ్ గెలుపుతో నియోజకవర్గం అభివృద్ధి సాధ్యం





**ఆలేరు అక్టోబర్ 28.(అఖండభూమి న్యూస్):** హైదరాబాద్ లోని జూబ్లీహిల్స్ నియోజకవర్గానికి నవంబర్ 11న జరగనున్న ఉప ఎన్నికలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న అనిల్ యాదవ్ విజయం ద్వారా నియోజకవర్గం అన్ని రంగాలలో అభివృద్ధి చెందుతున్నది ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య అన్నారు. మంగళవారం నాడు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ గెలుపు కోరుతూ ఆలేరు నియోజకవర్గం నుండి పెద్ద ఎత్తున్న కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలతో కలసి నియోజకవర్గ పరిధిలోని పలు కాలనీలలో ఇంటింటికి వెళ్లి ప్రచారం ప్రచారం చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ, అభివృద్ధి పథకాలు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి విజయానికి దోహదం చేస్తాయని ఆశ భావవ్యక్తం చేశారు. నవీన్ యాదవ్ గెలుపుతో నియోజకవర్గం అన్ని రంగాలలో అభివృద్ధి చెందుతుందని జోష్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొండ్రాజ్ వెంకటేశ్వరరాజు, ఆలేరు తాజా మాజీ వైస్ ఎంపీపీ గాజుల లావణ్య వెంకటేష్ యాదవ్, యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు బండపల్లి మహేష్, తదితరులు పాల్గొన్నారు....

# సంగటిత, అసంఘటిత రంగ కార్మికుల సమస్యలను పరిష్కరించడంలో పాలక ప్రభుత్వాలు వైఫల్యం

## సిఐటియు జిల్లా నాయకులు ఆంజనేయులు....

**మోటకొండూర్ అక్టోబర్ 28. (అఖండభూమి న్యూస్):** దేశంలోని సంఘటిత, అసంఘటిత రంగంలో పనిచేస్తున్న కార్మికుల సమస్యలను పరిష్కరించడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తిగా వైఫల్యం చెందాయని సిఐటియు జిల్లా నాయకులు కొల్లూరు ఆంజనేయులు అన్నారు. మంగళవారం నాడు యాదాద్రి భువనగిరి జిల్లా మోట కొండూరు మండల కేంద్రంలో జరిగిన సిఐటియు మండల కమిటీ నాలుగవ మహాసభకు బందెల పోచయ్య అధ్యక్షత వహించగా ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ ప్రభుత్వాలకు ఆదాయాన్ని పెంచి పోషిస్తున్న కార్మికుల సమస్యలను పరిష్కరించకుండా, మరిన్ని సమస్యలను సృష్టించేందుకు కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం కుట్టలు చేస్తుందని ఆరోపించారు. కార్మికులను కట్టు బానిసలుగా చేసే నూతన లేబర్ కోడ్లను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. నూతన లేబర్ కోడ్ల వలన కార్మికులు 12 గంటలు పనిచేయాల్సిన పరిస్థితి నెలకొంటుందని ఆందోళన వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వ విధానాలను రాష్ట్ర ప్రభుత్వం మరింత



అమలు చేసేందుకు మద్దతుగా జీవో నెంబర్ 282 తీసుకువచ్చి, 10 గంటల పని విధానం చేసేందుకు రంగం సిద్ధం చేస్తుందని ఆరోపించారు. అనేక రంగాలలో పనిచేస్తున్న కార్మికులకు కనీస సౌకర్యాలు, వేతనాలు ఇచ్చేందుకు కృషి చేయండి పాలక ప్రభుత్వాలు కార్మిక హక్కులను కాల రాయడం సమంజసం కాదని అన్నారు. పాలక ప్రభుత్వాలు అవలంబిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా కార్మికులు పెద్ద ఎత్తున ఉద్యమించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కన్వీనర్ వడ్డెబోయిన మహేందర్, నాయకులు గోసంగి పరమేశ్వర్, గంధమల్ల నరసింహ, మామిడాల మల్లయ్య, చీరాల ఉపేందర్, సిహెచ్ రోమన్, అమ్మనబోలు స్వామి, వంగపల్లి స్వామి, వేముల విట్టల్, రాంపల్లి కిషన్, ఎర్రబెల్లి మహేష్, చంద్రకళ, యాదమ్మ, బోట్ల మైసయ్య, లక్ష్మీనరసింహ, అరుణ, ఎల్లమ్మ, యాదమ్మ, మల్లయ్య, సర్వయ్య, సుదర్శన్, యాదగిరి, రమేష్, అంజయ్య, సత్తయ్య, సురేష్, తిరుమల్, నరసింహ, బాబు, కనకయ్య, శ్రీనివాస్, బుచ్చయ్య, తదితరులు పాల్గొన్నారు

# రియల్ ఎస్టేట్ వ్యాపారి తీగేలా నర్సారెడ్డి పై తీవ్ర ఆరోపణలు

-సెట్ బ్యాక్ లేకుండా అపార్ట్మెంట్ నిర్మిస్తున్నారని ఒకరు..

-ప్రభుత్వ భూమిలో ఇండ్లు నిర్మిస్తున్నారని మరొకరు..

-సబ్ కలెక్టర్, మున్సిపల్ కమిషనర్, ఇరిగేషన్ అధికారులకు ఫిర్యాదులు..

-రియల్ ఎస్టేట్ వ్యాపారులు, ప్రజల్లో చర్చగా మారిన తీగేల నర్సారెడ్డి..

**నిజామాబాద్ జిల్లా ప్రతినిధి మనోహర్ అఅక్టోబర్ 28 (అఖండ భూమి న్యూస్):** నిజామాబాద్ జిల్లా ఆర్మూర్ పెర్కిట్ గ్రామానికి చెందిన రియల్ ఎస్టేట్ వ్యాపారి తీగేల నర్సారెడ్డి పెర్కిట్ కోటర్మూర్ లో ఎలాంటి సెట్ బ్యాక్, ఫైర్ సేఫ్టీ, రోడ్లు లేకుండా నిబంధనలకు విరుద్ధంగా భారీ అపార్ట్మెంట్ నునిర్మిస్తున్నారని, ఎలాంటి వసతులు లేకుండా అపార్ట్మెంట్లను ఎలా అమ్ముతున్నారని ఎన్ఫోర్స్మెంట్, మున్సిపల్, ఫైర్ సేఫ్టీ అధికారులు అపార్ట్మెంటును సీజ్ చేయాలని, ఏదైనా జరగరాని సంఘటన జరిగితే ఎవరు బాధ్యులని ఆరోపిస్తూ బిఆర్ఎస్ పార్టీ ఆర్మూర్ పట్టణ అధ్యక్షుడు పూజ నరేందర్ మున్సిపల్, ఫైర్ సేఫ్టీ అధికారులకు తీగేల నరసారెడ్డి పై ఫిర్యాదు చేశాడు.

### ప్రభుత్వ రూముల్లో అక్రమంగా ఇండ్ల నిర్మాణం ఎమ్మార్పీఎస్ మైలారం బాలు ఆరోపణ..

ఆర్మూర్ మున్సిపల్ పరిధిలోని పెర్కిట్ కోటర్మూర్ లోని సర్వే నెంబర్ 202/3 భూమిని కబ్జా చేసి రియల్ ఎస్టేట్ వ్యాపారి తీగేల నర్సారెడ్డి 24 ఇండ్లు నిర్మిస్తున్నాడని మున్సిపల్ అధికారులు చూడకుండానే అనుమతి ఇచ్చారని, అక్రమ కట్టడాలను తక్షణం నిలిపివేయాలని డిమాండ్ చేశారు. అధికారులకు ఫిర్యాదు చేస్తే ఏమొస్తుందని, డబ్బులు ఇస్తా తీసుకోండని తీగేల నర్సారెడ్డి సన్నిహితులతో రాయబారానికి పంపిస్తున్నాడని, అధికారులు పట్టించుకుని నిర్మాణం పనులను నిలిపివేయాలని ఎమ్మార్పీఎస్ ఆర్మూర్ నియోజకవర్గ ఇన్చార్జ్ మైలారం బాలు డిమాండ్ చేస్తూ మున్సిపాల్ కమిషనర్ కు ఫిర్యాదు చేశారు.

### జిల్లా వ్యాప్తంగా చర్చ

రియల్ ఎస్టేట్ వ్యాపారి తీగేల నర్సారెడ్డి పై ఎమ్మార్పీఎస్,





బిఆర్ఎస్ పార్టీ నాయకులు అధికారులకు ఫిర్యాదు చేయడంతో ఆర్మూర్ పట్టణంతో పాటు, జిల్లా వ్యాప్తంగా రియల్ ఎస్టేట్ వ్యాపారుల్లో చర్చనీయాంశంగా మారింది. అధికారుల స్పందించి విచారణ జరిపించి తీగేల నర్సారెడ్డి పై చర్య తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

# బెల్లంపల్లి ప్రజలకు వీధి కుక్కల బెడద



**బెల్లంపల్లి అక్టోబర్ 28 (అఖండ భూమి న్యూస్):** మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి పట్టణ 31వ వార్డులో మంగళవారం ఉదయం పాలు అమ్ముకునే దారవెల్లి లక్ష్మి టేకులపెల్లి కీ చెందిన వృద్దురాలుని వీధి కుక్కలు వెంటపడి తీవ్రంగా గాయపరిచేయి,తీవ్రంగా గాయలయ్యి రక్తశ్రావం ఎక్కువగా కావడంతో బస్తీ వాసులు స్పందించి వృద్దురాలిని బెల్లంపల్లి ప్రభుత్వ అస్పత్రికి తరలించారు. కుక్కల విషయంలో బస్తీ ప్రజలు స్పందించి వీధి కుక్కలపట్ల తగు చర్యలు తీసుకుని మరోమారు ప్రజలకు హాని కలుగకుండా చర్యలు తీసుకోవాలని బెల్లంపల్లి మున్సిపల్ కమిషనర్ కు వినతిపత్రం ఇవ్వడం జరిగింది.

### స్పందించిన మాజీ కౌన్సిలర్ గెల్లి రాజలింగు

మంగళవారం వీధి కుక్కలా దాడిలో తీవ్రంగా గాయపడిన విసహాయంలో మాజీ కౌన్సిలర్ గెల్లి రాజలింగు స్పందించి జిల్లా కలెక్టర్ కు వినతిపత్రం అందజేశారు. వీధి కుక్కలవల్ల బెల్లంపల్లి మున్సిపల్ ఏరియాలోని 34వ వార్డ్ ప్రజలు బయటకెల్లాలంటే



బయపడ్తున్నారని మంగళవారం జరిగిన ఘటన స్థానిక ప్రజల్లో ఇంకా భయందోళనలకు గురించేసిందని,బెల్లంపల్లి పట్టణంలో అలాగే 31వ వార్డ్ లో కుక్కల సంతతి ఎక్కువ అవ్వడం వలన పిల్లలు, మహిళలు,వృద్దులు బయటకు వెళ్లాలంటే భయంతో వణికిపోతున్నారని ఈ వీధి కుక్కల దాడులు గతంలో కూడా జరిగాయాని వీటిపై చర్యలకు గత%శీ%లో కూడా కౌన్సిల్లో సభ్యుల తీర్మానం చేసారు.ఇలాంతి ప్రమాదకర పరిస్థితులు మళ్ళీ పునరావృతం కాకుండా తక్షణమే తగు చర్యలు తీస్కొని కుక్కల నియంత్రణకు మున్సిపల్ సిబ్బందిని నియమించి పట్టణంలోని వీధి కుక్కలను పట్టించే కార్యక్రమం చేపట్టాలని కోరుకున్నారు.అదేవిదంగా గాయపడిన బాధితురాలికి వైద్య సహాయం అందించాలని,కలెక్టర్ చొరవతో ఈ సమస్య పరిస్కారమైతే



ప్రజలకు మేలు చేసినవారు అవుతారని కలెక్టర్ వాట్స్ అప్ మెస్సేజ్ లో కోరుకున్నారు...

# నవంబర్ 11 న కల్లుగీత కార్మిక సంఘం జిల్లా మహాసభలను జయప్రదం చేయండి



## కల్లుగీత కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు వెంకట్ గౌడ్ పిలుపు..

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి అక్టోబర్ 28 (అఖండ భూమి న్యూస్):** కల్లుగీత కార్మిక సంఘం జిల్లా మహాసభలను జయప్రదం చేయాలని నసూర్లబాద్ మండల కేంద్రము లో కల్లు గీత కార్మిక సంఘం మహాసభల కరపత్రాలు మంగళవారం ఆవిష్కరణ చేశారు. అనంతరం కల్లుగీత కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు వెంకట్ గౌడ్ మాట్లాడుతూ. కల్లుగీత కార్మిక సంఘం ఏర్పడి 68 సంవత్సరాలు అవుతుందని ఈ 68 సంవత్సరాల ప్రయాణం లో ఎన్నో విజయాలు సాధించుకున్నాం ఇంకా సాధించాల్సి నవి ఉన్నాయని 1957 లో ధర్మాభిక్షం దాట్ల ఆధ్వర్యంలో ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సంఘం దొరలను భూస్వాములను ఎదిరించి హర్రాజు, మామ్లా లను రద్దు చేయించుకుని సొసైటీలను ఏర్పాటు చేసుకొని చెట్టుపై హక్కు ఎక్స్గ్రెషియా పెన్షన్ లాంటి అనేక హక్కులను సాధించుకున్నామని అన్నారు. అనేకమంది నాయకులు ధర్మ బిక్షం ఎస్ ఆర్ దాట్ల మల్లయ్య తొట్ల మలుసూరు లాంటి అనేకమంది అమరవీరుల స్ఫూర్తితో కల్లు గీత కార్మిక సంఘం దీక్షతో పని చేస్తుందని అలాంటి సంఘం జిల్లా రాష్ట్ర మహాసభలు నవంబర్ 11 న కామారెడ్డి జిల్లా మహాసభ ఉంటుందని ఈ మహాసభ ను జయప్రదం చేయాలని నవంబర్ 28 ,29,30 తేది ల్లో రాష్ట్ర మహాసభలు సూర్యాపేట లో ఉంటాయని రాష్ట్ర మహాసభలు జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు ఈ మహా సభలో కల్లు గీత వృత్తి రక్షణకై 3 సంవత్సరాలు కాలంలో ఎలాంటి పోరాటాలు నిర్వహించాలని తిర్మాణాలు జరుగుతాయని తెలంగాణ రాష్ట్ర ఏర్పడిన తర్వాత గీత కార్మికుల సంక్షేమానికి అభివృద్ధికి ఎలాంటి చర్యలు చేపట్టాలో ప్రభుత్వానికి ఎప్పటికప్పుడు పోరాటాల ద్వారా తెలియజేస్తూ కార్మికుల పక్షాన నికరంగా నిలబడి అనేక కార్యక్రమాలను నిర్వహించడం జరిగిందని తెలిపారు. వృత్తి రక్షణ కోసం రాష్ట్రవ్యాప్తంగా పోరాటాలను నిర్వహిస్తుందని ఈ పోరాటాల్లో యువత కల్లు గీత కార్మికులు ఐక్యంగా పోరాటాలకు సిద్ధం కావాలని అన్నారు. ప్రభుత్వం వృత్తిలో ఆధునీకరణ చేపట్టి మార్కెట్ సౌకర్యం కల్పిస్తే 5 లక్షల మందికి ఉపాధి దొరుకుతుందని అన్నారు.కేరళ రాష్ట్రం లో కల్లుగీత వృత్తి మీద ఆధునికరణ చేసి లక్షలాది మందికి జీవనోపాధి కలిగిస్తుందని కల్లగీత వృత్తిని రక్షించాలంటే మద్యం తగ్గించి స్వచ్ఛమైన కల్లును ప్రజలకు అందించే విధంగా అధునికరణ చేపట్టాలని మార్కెట్ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమం జిల్లా కల్లుగీత కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు వెంకట్ గౌడ్ నాయకులు యాదగిరి గౌడ్, నర్సింహులు గౌడ్ దత్తా గౌడ్ వేణు గౌడ్,రామ గౌడ్ యాదగిరి గౌడ్,లక్ష్మణ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు

# జూబ్లీహిల్స్ ఎన్నికల వ్యూహంపై పీసీసీ సమీక్ష సమావేశం



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి అక్టోబర్ 28 (అఖండ భూమి న్యూస్):** హైదరాబాదులోని గోల్కొండ హెూటల్ లో జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం అనుసరించాల్సిన వ్యూహలపై తెలంగాణ కాంగ్రెస్ మైనారిటీ ముఖ్యనేతలతో పీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ మంగళవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా మంత్రులు పొన్నం ప్రభాకర్ , వివేక్ , ఏఐసీసీ కార్యదర్శి విశ్వనాధన్ , కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ , కార్పొరేషన్ చైర్మన్లు, ఇతర ముఖ్య నేతలతో కలిసి పాల్గొన్న రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ అలీ పాల్గొన్నారు.

# మినీ ట్యాంక్ బండ్ పనులు ముమ్మరం..!!



**చండూరు అక్టోబర్ 28 (అఖండ భూమి న్యూస్):** చండూరు మున్సిపాలిటీ పరిధిలో శనగకుంట వద్ద చేపట్టిన మినీ ట్యాంక్ పనులు అట్టహాసంగా ప్రారంభమయ్యాయి. ఇటీవల మునుగోడు శాసనసభ్యులు కోమటి రెడ్డి రాజగోపాల్ రెడ్డి ఈ పనులు ప్రారంభించిన విషయం తెలిసినదే,సోమవారం రోజు పనులను పురోగతిన పర్యవేకించిన స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ...చండూరు మున్సిపాలిటీ అభివృద్ధి లక్ష్యంగా మునుగోడు శాసనసభ్యులు కృషి ఎల్లవేళలా చేస్తారని తెలిపారు...

# వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్.




**కామారెడ్డి జిల్లా ప్రతినిధి అక్టోబర్ 28 (అఖండ భూమి న్యూస్):** జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేసి కొనుగోలు కేంద్రాల తీరును అధికారులను అడిగి తెలుసుకున్నారు. సదా శివనగర్ మండల కేంద్రం, రాంరెడ్డి మండలం లోని ఉప్పల్ వాయి గ్రామంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వాతావరణ శాఖ సూచనల మేరకు తుపాను ప్రభావం వలన వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున జిల్లాలో అన్ని వరి కొనుగోలు కేంద్రాలలో అవసరమైన ఏర్పాట్లను చేయాలనీ, రైతులు నష్టపోకుండా, ధాన్యం తడవకుండా టార్పాలిన్ కవర్లతో పాటు అవసరమైన సౌకర్యాలు వెంటనే వేగవంతం చేయాలని, రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలి అధికారులను ఆదేశించారు. రానున్న రోజుల్లో వర్షా ప్రభావంతో అవసరమైతే వరి కోతలు జరపకుండా రైతులకు క్షేత్రస్థాయిలో అవగాహన కల్పించాలని కాగా, కొనుగోలు కేంద్రాల నుండి మిల్లులకు ధాన్యం పంపిన వెంటనే దిగుమతి చేసుకునేలా పర్యవేక్షణ జరపాలని అన్నారు. కేంద్రాల వద్ద వడ్ల కాంటాలను పరిశీలించి, వాతావరణం బాగలేనందున కాంట వేసిన బస్తాలు సంరక్షించుకోవాలని సెంటర్ ఇంఛార్జీకి , సంఘ కార్యదర్శికి సూచించారు కొనుగోలు కేంద్రాలను రైతుల తమ పంటను తీసుకోవచ్చేటప్పుడు నాణ్యత ప్రమాణాలు, తేమ శాతం ,తదితర పాటించాలని , వర్షం వచ్చే అవకాశాలు ఎక్కువగా ఉన్నందున వడ్ల కుప్పలు వర్షానికి తడవకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. అలాగే రైస్ మిల్లు వద్ద వడ్ల సంచులు దించుకున్న వెంటనే, రిసిప్ట్ పొంది వెంటనే ట్యాబ్ ఎంట్రీ పూర్తి చేయవలసిందిగా సెంటర్ ఇంఛార్జీకి సూచించారు. జిల్లాలో మొత్తం 427 కేంద్రాలు, 233 ఫాక్స్ కేంద్రాలు, 193 ఐకెపి, గ్రేడ్ ఎ రకం రూపాయల క్వింటాలుకు 2389, సాధారణ రకం క్వింటాలుకు 2369 కలెక్టర్ వెంట డిప్యూటి కలెక్టర్ రవితేజ, %ంతీశీ% మదన్ మోహన్ %ణజూ% రామ్మోహన్ క్లస్టర్ ఆఫీసర్ లక్ష్మణ్ , %ణవీ, ణజూూ (జూ) ూూ, ూజూూ% సంఘ కార్యదర్శులు, సెంటర్ ఇంఛార్జీలు పాల్గొన్నారు.

## తుఫాన్ సహాయక చర్యల్లో లో యువకుల స్వచ్ఛంద సేవలు



**కాట్రేనికోన అక్టోబర్ 28 (అఖండ భూమి న్యూస్):** తుఫాను నడుస్తున్న సమయంలో భారీగా చెట్లు కూలిపోతున్నాయి. రహదారులకు అడ్డంగా పడిపోతున్నాయి. కొన్నిచోట్ల గృహాలపై పడిపోతున్నాయి. కాట్రేని కోన కు చెందిన పిఎస్ఎన్ రాజు ఆధ్వర్యంలో పలువురు యువకులు స్వచ్ఛంద సేవలు అందిస్తున్నారు. రంపలు ఇతర సామాగ్రితో రంగంలోకి దిగారు. ఎక్కడ చెట్లు కూలిన వెంటనే అక్కడ ప్రత్యక్షమవుతున్నారు. పడిపోయిన చెట్లను వెంటనే తొలగిస్తున్నారు. ఈ బృందాన్ని పలువురు అభినందిస్తున్నారు.

## తుఫాన్ పట్ల జాగ్రత్తగా ఉండాలి.



**జి.మాడుగుల, అక్టోబర్ 28 (అఖండ భూమి న్యూస్):** రాష్ట్ర వ్యాప్తంగా పడుతున్నా వర్షాల వల్ల మండలంలో రెండు ఇళ్లు పాక్షికంగా దెబ్బతిన్నాయి. గెమ్మెలి పంచాయతీ జి.కొత్తూరు గ్రామంలో బోరగం వెంకట రావు ఇల్లు తుఫాన్ దాటికి పాక్షికంగా కూలిపోయింది. సోలభం పంచాయతీ వయ్యారిగరువు లో పాంగి భాస్కర్ రావు ఇల్లు సైతం సగభాగం పడిపోయింది.మండలంలో వాగులు ఉప్పొంగి ప్రవహించాయి. మంగళవారం జరగాల్సిన వారపు సంత రద్దు కాగా రైతులు ఇబ్బందులు పడ్డారు. కొక్కిరా పల్లి ఘాటి లో రోడ్డుకు అడ్డంగా గాలికిచెట్టు కూలిపోవడంతో జి. మాడుగుల సి ఐ శ్రీనివాస్ రావు, ఎస్సై షణ్ముఖరావు సిబ్బంది కలిసి వెంటనే తొలగించి రాకపోకలకు అంతరాయం లేకుండా చర్యలు చేపట్టారు.కుంబిడి సింగ వెళ్లి దారిలో ఉన్నా గడ్డను దాటేందుకు గిరిజనులు ఇబ్బందులు పడుతున్నారని తెలిసి తహసిల్దార్ రాజ్ కుమార్ గిడ్డి వెళ్లి పరిశీలించారు. రహదారి నీ తాత్కాలికంగా మూసివేసినట్టు అధికారులు తెలిపారు.డి కంటవరం లో పురిటి నొప్పులతో బాధపడుతున్న గర్భిణీ కు సిడిపిఒ బాలచంద్ర మణి దేవి ఆసుపత్రి కి తరలించరు. తుఫాన్ వల్ల నిరాశ్రయులు అయితే వారి కోసం జి.మాడుగుల లో ఉన్నా పాఠశాలలు పునరావాస కేంద్రాలు గా ఉపయోగించి కావాలని తహశీల్దార్ తెలిపారు.



## పునరావాస కేంద్రాలను దగ్గరుండి పరిశీలిస్తున్న తాసిల్దార్ సిహెచ్ పద్మావతి




**చెరుకుపల్లి అక్టోబర్ 28 (అఖండ భూమి న్యూస్):** మండల పరిధిలోని తుఫాను పునరావాస కేంద్రంలో బాధితులకు ఎల్లప్పుడూ మెరుగైన వసతులు కల్పిస్తున్నామని తాసిల్దార్ సిహెచ్ పద్మావతి తెలియజేశారు మంగళవారం మండలంలోని కావూరు గ్రామంలోని పునరావాస కేంద్రాన్ని ఆమె పరిశీలించారు. కేంద్రంలో ఆహార పంపిణీ, సౌకర్యాలు, వైద్య సేవలను 24 గంటలు అందుబాటులో ఉండాలని తెలియజేశారు రాష్ట్ర రెవిన్యూ శాఖ మంత్రి అనగానే సత్యప్రసాద్ ఆదేశాల మేరకు మండలంలో. 17 పునరావాస కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు, తెలియజేశారు వారికి మెరుగైన సౌకర్యాలు కల్పించినట్లు తెలిపినారు గ్రామాల్లో తుఫాను ప్రభావిత ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఎక్కడైనా అసౌకర్యాలు కలిగితే తమ దృష్టికి తీసుకురావాలని ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రెటరీ ఎం దోగేంద్ర మరియు వీఆర్వో ఎం శివకుమార్ ప్రాథమిక ఉన్నత పాఠశాల హెచ్ఎం వనజాక్షి మరియు సిబ్బంది పాల్గొన్నారు

## పచ్చని చెట్టుగా మారిన కరెంటు ట్రాన్స్ఫార్మర్ స్తంభం

మూడు సంవత్సరాలుగా పట్టించుకోని విద్యుత్ అధికారులు

**కాకినాడ జిల్లా గండేపల్లి అక్టోబర్ 28 (అఖండ భూమి న్యూస్):** గండేపల్లి మండలం బొర్రంపాలెం గ్రామంలో ఊరికి దగ్గరగా ఒక కరెంటు ట్రాన్స్ఫార్మర్ స్తంభం పచ్చని చెట్టుగా మారింది. స్థానిక ప్రజలు మాట్లాడుతూ గత మూడు సంవత్సరాలుగా ఈ స్తంభానికి పచ్చని తుప్పలు పాదులు పట్టి కరెంటు స్తంభం నుంచి ఎప్పుడూ నిప్పు రవ్వలు రాలుతూ భయాందోళనలు కలిగిస్తుందని ఎవరైనా పిల్లలు గాని వెళ్లి చెట్టు అని పట్టుకుంటే కరెంటు షాక్ కొట్టే పరిస్థితి ఉందని ముఖ్యంగా ముంతా తుఫాను నేపథ్యంలో స్తంభం అంత విద్యుత్ సరఫరా అవుతుందని వెంటనే ఎలక్ట్రికల్ అధికారులు చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

## చెరుకుపల్లి లో పునరావస కేంద్రాలను సందర్శించిన యానాదుల ( గిరిజన) యూత్ ఫెడరేషన్ బాపట్ల జిల్లా అధ్యక్షులు చౌటూరి రమేష్




**చెరుకుపల్లి అక్టోబర్ 28 (అఖండ భూమి న్యూస్):** మొంథా తుపాను ప్రభావంతో చెరుకుపల్లి మండలంలో ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రాలను సందర్శించిన యానాదుల (గిరిజన) యూత్ ఫెడరేషన్ బాపట్ల జిల్లా అధ్యక్షులు చౌటూరి రమేష్ పునరావాస కేంద్రాలలో ఆశ్రయం పొందుతున్న యానాది కుటుంబాలతో మాట్లాడి వారికి అందిస్తున్న సౌకర్యాల గురించి అడిగి తెలుసుకుని, రెవెన్యూ సిబ్బందితో మాట్లాడి వారికి అందిస్తున్న సౌకర్యాల గురించి అడిగి తెలుసుకోవడం జరిగింది,అలాగే యానాదులు కాలువ కట్టలకు చెరువు కట్టలకు దగ్గరగా జీవన కొనసాగిస్తారు కాబట్టి అవి పొంగిన యెడల ప్రమాదం జరిగే అవకాశం ఉన్నందున ప్రతి ఒక్కరు కూడా ప్రభుత్వం ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రాలకు వెళ్లాలని సూచించడం జరిగింది...

## మొంథ తుఫాన్ పునరావాస కేంద్రాన్ని పరిశీలించిన కౌన్సిలర్ రాజేష్ బాబు

బాధితులకు 150 దుప్పట్లు పంపిణీ, జనరేటర్ ఏర్పాటుకు ఆదేశాలు




**నాతవరం అక్టోబర్ 28 (అఖండ భూమి న్యూస్):** గౌరవ స్పీకర్ శ్రీ చింతకాయల అయ్యన్నపాత్రుడు గారి ఆదేశాల మేరకు, యువ నాయకులు మరియు కౌన్సిలర్ రాజేష్ బాబు 'మొంథ' తుఫాన్ పునరావాస కేంద్రాన్ని పరిశీలించారు. తొలుత తాండవ ప్రాజెక్టును పరిశీలించిన అనంతరం, ఆయన నాతవరం మండలం మాధవ నగరం హైస్కూల్‌లో ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రాన్ని సందర్శించారు. ?ఈ సందర్భంగా, కేంద్రంలో ఆశ్రయం పొందుతున్న ప్రజలతో రాజేష్ బాబు స్వయంగా మాట్లాడి, వారికి అందుతున్న సౌకర్యాలు మరియు ఇతర ఏర్పాట్ల గురించి అడిగి తెలుసుకున్నారు. ?ముఖ్యంగా, చలి తీవ్రత కారణంగా ఇబ్బంది పడుతున్నామని, దుప్పట్లు కావాలని బాధితులు ఆయన దృష్టికి తీసుకువచ్చారు. దీనిపై తక్షణమే స్పందించిన రాజేష్ బాబు, తన సొంత నిధులతో 150 దుప్పట్లను తెప్పించి బాధితులకు పంపిణీ చేశారు. ?అదేవిధంగా, పునరావాస కేంద్రంలో విద్యుత్ సరఫరా లేకపోవడంతో ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారని తెలుసుకుని, తక్షణమే జనరేటర్ ఏర్పాటు చేయాల్సిందిగా సంబంధిత అధికారులకు ఆయన సూచించారు. ?ఈ సందర్భనలో తాండవ ప్రాజెక్టు చైర్మన్ శ్రీ కరక సత్యనారాయణ, నాతవరం మండల పార్టీ ప్రెసిడెంట్ శ్రీ నందిపల్లి వెంకటరమణ, జనసేన పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ శ్రీ రాజన్న సూర్య చంద్ర, ఇతర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.


## తాండవ ప్రాజెక్టును పరిశీలించిన యువ నాయకులు రాజేష్ బాబు ?'మొంథ' తుఫాన్ ప్రభావంపై అప్రమత్తత అవసరం: అధికారులకు సూచన





**నర్సీపట్నం అక్టోబర్ 28 (అఖండ భూమి న్యూస్):** ?గౌరవ ఆంధ్రప్రదేశ్ శాసనసభ స్పీకర్ శ్రీ చింతకాయల అయ్యన్నపాత్రుడు గారి ఆదేశాల మేరకు, యువ నాయకులు మరియు కౌన్సిలర్ రాజేష్ బాబు 'మొంథ' తుఫాన్ ప్రభావాన్ని దృష్టిలో ఉంచుకుని తాండవ ప్రాజెక్టును పరిశీలించారు. ఈ పర్యటనలో ఆయన తాండవ ప్రాజెక్ట్ చైర్మన్ కరక సత్యనారాయణ, ప్రాజెక్ట్ అధికారులు డి ఈ, ఏ ఈ లతో సమావేశమై ప్రాజెక్టును సందర్శించారు . ?ఈ సందర్భంగా, ప్రాజెక్టు వద్ద ఉన్నటువంటి ప్రస్తుత నీటి నిల్వలు, వాతావరణ పరిస్థితులను శ్రీ రాజేష్ బాబు అధికారులను అడిగి తెలుసుకున్నారు. వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా, అంటే వర్షాలు అధికంగా కురిసినా లేదా తక్కువగా ఉన్నా, తక్షణమే చేపట్టాల్సిన చర్యల గురించి స్పీకర్ గారి ఆదేశాలను ఆయన అధికారులకు స్పష్టం చేశారు. ?ప్రాజెక్టు పరిస్థితిని నిత్యం నిశితంగా పరిశీలిస్తూ, ఈ విషయాలను ఎప్పటికప్పుడు గౌరవ స్పీకర్ గారికి కూడా తెలియజేయాలని ఆయన అధికారులకు సూచించారు. ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా తక్షణమే అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాల్సిందిగా కోరినట్లు రాజేష్ బాబు తెలియజేశారు. ?ఈ సందర్శనలో నాతవరం మండల పార్టీ ప్రెసిడెంట్ నందిపల్లి వెంకటరమణ, జనసేన పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ రాజన్న సూర్య చంద్ర, ప్రాజెక్ట్ డైరెక్టర్లు, ఇతర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఆధార్ బయోమెట్రిక్ అప్డేట్ కేంద్రం నాతవరంలో ప్రజలు సద్వినియోగం చేసుకోండి



**అనకాపల్లి జిల్లా నాతవరం మండలం అక్టోబర్ 28 (అఖండ భూమి న్యూస్):** అనకాపల్లి జిల్లా నాతవరం మండల కేంద్రంలో నాతవరం గ్రామ వార్డు సచివాలయంలో మంగళవారం ఆధార్ బయోమెట్రిక్ అప్డేట్ కేంద్రాన్ని ప్రారంభించడం జరిగింది ప్రతి ఒక్కరూ ఈ యొక్క అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని చదువుకొను పిల్లలు ఆధార్ బయోమెట్రిక్ అప్డేట్ చేయించుకోవాలని అడ్రస్ మార్పు ఆధార్ లో తప్పిదములను సరి చేయబడతాయని ఈ ఆధార్ కేంద్రం మంగళవారం బుధవారం మాత్రమే ఉంటుందని అందువలన స్కూల్లో చదువుకున్న ప్రతి ఒక్క విద్యార్థిని విద్యార్థులు ఆధార్ బయోమెట్రిక్ చేయించుకోవాలని వారు కోరారు

## రాజేష్ కి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన నాతవరం మండల టిడిపి యూత్



**అనకాపల్లి జిల్లా నాతవరం మండలం అక్టోబర్ 28 (అఖండ భూమి న్యూస్):** నర్సీపట్నం మున్సిపాలిటీ కౌన్సిలర్ తెలుగుదేశం పార్టీ యువ నాయకులు చింతకాయల రాజేష్ కి నాతవరం మండలం టిడిపి యూత్ జన్మదిన శు భాకాంక్షలు తెలియజేశారు అనంతరం రాజేష్ కి యూత్ సభ్యులు సాలువ కప్పి పుష్పగుచ్చం ఇచ్చి ఆయన్ని సత్కరించడం జరిగింది ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాతవరం మండల యువజన విభాగం అధ్యక్షులు పోలిపర్తి సాయి నర్సీపట్నం మార్కెట్ యార్డ్ డైరెక్టర్ తెలుగుదేశం పార్టీ యువ నాయకులు వెలగా వెంకట కృష్ణారావు కొత్త సతీష్ దాసు టిడిపి యూత్ తదితరులు పాల్గొన్నారు

## మాలల రణభేరిను సభ ను విజయవతం చేద్దాం: మాల మహానాడు జిల్లా కార్యదర్శి మాల జగన్



**రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ నియోజకవర్గం అక్టోబర్ 28 (అఖండ భూమి న్యూస్):** రంగారెడ్డి జిల్లా, కేశంపేట్ మండలం, సంగెం ,మంగళ్ గూడెం గ్రామలలో మాలల రణభేరి మహాసభ కరపత్రాలను విడుదల చేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాల మహానాడు జిల్లా కార్యదర్శి మాల జగన్ , షాద్ నగర్ డివిజన్ అధ్యక్షులు సుంకం నరసింహ పాల్గొని మాట్లాడుతూ నవంబర్ 23వ తేదీన సరూర్నగర్ లోని జరగబోయే మాలల రణభేరి మహాసభను చేయాలని పిలుపునిచ్చారు. మాలలు హక్కులకై ఉద్యమించాలని కోరారు. మాల ప్రజలు తమ ఉనికి చాటాలని అన్నారు. ఈ కార్యక్రమంలో షాద్నగర్ మాల మహానాడు డివిజన్ నాయకులు బట్టు గాలయ్యా, నరేష్, అశోక్,కేశంపేట్ మండల అధ్యక్షులు నాగేటి పెంటయ్య, ఉపాధ్యక్షులు బేగరి నరసింహ, సంగెం గ్రామ అధ్యక్షులు శేఖర్, ఉపాధ్యక్షులు అనిల్, కోశాధికారి ఎం శేఖర్, మురళి మంగళ గూడెం గ్రామ అధ్యక్షులు ఎం చెన్నయ్య, ఉపాధ్యక్షులు రవీందర్, కార్యదర్శి శ్రీశైలం, ప్రచార కార్యదర్శి వెంకటేష్, గిరిబాబు తదితరులు పాల్గొన్నారు.

## లోతుకుంటాలో కస్తూర్బా గాంధీ బాలికల జూనియర్ కళాశాలలో హెల్త్ క్యాంప్ నిర్వహణ...

మెడికల్ ఆఫీసర్ ఉమామహేశ్వరి ఆధ్వర్యంలో...



**వలిగొండ అక్టోబర్ 28.( అఖండ భూమి న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలంలోని లోతుకుంట గ్రామంలో మంగళవారం రోజున కస్తూర్బా గాంధీ బాలికల జూనియర్ కళాశాల విద్యాలయంలో తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన బాలికల ఆరోగ్యం గురించి మెడికల్ ఆఫీసర్ ఉమామహేశ్వరి, ఆధ్వర్యంలో హెల్త్ క్యాంప్ నిర్వహించారు. స్కూల్లో ఉన్నటువంటి బాలికలకు చెకప్ చేసి ఆరోగ్య సమస్యలు తెలుసుకొని వారికి తగిన మెడిసిన్ అందజేశారు. ఈ కార్యక్రమంలో సిజ్ను, ఎం ఎల్ హెచ్ పి అరూర్ పి.హెచ్.ఎస్.ఎస్ అనురాధ, ఏ ఎన్ ఎం శోభారాణి, సంధ్యారాణి, ఆశ వర్కర్లు బి అలివేల, ఏ అరుణ, తదితరులు పాల్గొన్నారు....

## ఆర్థిక సహాయం అందజేసిన : లింగోజు కిరణ్ కుమార్..!!



**(అఖండభూమి)అక్టోబర్ 28 (అఖండ భూమి న్యూస్):** నిరుపేద అయినటువంటి వృద్ధులు, లచ్చమ్మ గూడెం నివాసి పెంకుటిల్లు జీవిస్తున్నారు, కొన్ని ఆర్థిక సమస్యలు ఉన్నాయని,కురుపాటి గణేష్ ద్వారా తెలుసుకున్న కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి వీరాభిమాని, ప్రధాన అనుచరుడు కే ఆర్ జి ఆర్ ఆర్మీ నాయకుడు లింగోజు కిరణ్ కుమార్ తన సొంత డబ్బులు రూ. 5000 ఆర్థిక సహాయం అందజేయడం జరిగింది.. ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి త్వరగా మంత్రి పదవి రావాలని ఈ సందర్భంగా ఆకాంక్షించారు.. రాజ్ గోపాల్ రెడ్డికి మంత్రి పదవి రావాలని పలు సేవ కార్యక్రమాలు చేస్తున్నట్లు కిరణ్ కుమార్ తెలిపారు..

## జూబ్లీహిల్స్‌లో మజ్లిస్, బీజేపీ మధ్యే పోటీ...




**కామారెడ్డి జిల్లా ప్రతినిధి అక్టోబర్ 28 (అఖండ భూమి న్యూస్):** జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక ప్రచారంలో బీజేపీ స్పీడ్ పెంచింది. ఈ రోజు(సోమవారం) స్టేట్ ఆఫీస్‌లో రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్ రావు అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి, బీజేపీ ఎంపీలు, ఎమ్మెల్యేలు పాల్గొన్నారు. జూబ్లీహిల్స్ సీటును ఎలాగైనా దక్కించుకోవాలని రామ్‌చందర్ రావు నేతృత్వంలో బీజేపీ వ్యూహాలు రచిస్తోంది. అయితే నగరంలోని కార్పొరేటర్లు, పార్టీ క్యాడర్‌ను ప్రచారంలోకి దింపాలని సమావేశంలో బీజేపీ నిర్ణయం తీసుకున్నట్లు సమాచారం. మరోవైపు కిషన్ రెడ్డి వరుసగా ప్రచారం నిర్వహిస్తున్న సంగతి తెలిసిందే. ఈ సందర్భంగా బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్ రావు మాట్లాడారు.. జూబ్లీహిల్స్‌లో మజ్లిస్‌కు బీజేపీకి మధ్యే పోటీ అని కీలక వ్యాఖ్యలు చేశారు. జూబ్లీహిల్స్ ప్రజలు బీజేపీకి వేయకుంటే మజ్లిస్ సీట్లు 8 అవుతాయని పేర్కొన్నారు. మజ్లిస్‌ను ఆపాలి అంటే బీజేపీని గెలిపించాలని ఆయన కోరారు. ప్రజల్లో బీజేపీని గెలిపించాలనే ఆలోచన ఉందని అభిప్రాయం వ్యక్తం చేశారు. 2028 జరిగే సాధారణ ఎన్నికల్లో బీజేపీ గెలిచేందుకు జూబ్లీహిల్స్ నాంది కావాలని పిలుపునిచ్చారు.

## హరీష్ రావుకు పితృవియోగం....



**హైదరాబాద్ అక్టోబర్ 28. (అఖండభూమి న్యూస్):** మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావు పితృమూర్తి సత్యనారాయణ గత కొంతకాలంగా వృద్ధాప్య, ఆరోగ్య సమస్యలతో బాధపడుతూ మంగళవారం నాడు తుది శ్వాస విడిచారు. సత్యనారాయణ స్వగ్రామం కరీంనగర్ జిల్లా కొత్తపల్లి కాగా ఆయన హైదరాబాదులోని హరీష్ రావు స్వగృహం క్రిన్స్ విల్లాసులో సత్యనారాయణ పార్థీవ దేహాన్ని ప్రజల సందర్శనార్థం ఉంచారు. ఈ విషాదం నెలకొన్న సమయంలో పలువురు రాజకీయ నేతలు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు, అభిమానులు హరీష్ రావు నివాసానికి వెళ్లి, సత్యనారాయణ రావు భౌతిక దేహాన్ని సందర్శించి, పూలమాలలు వేసి, నివాళులర్పించారు. అనంతరం హరీష్ రావును కలిసి ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు.....

## అధిక వడ్డీలతో సామాన్యుల జీవితాలను చిన్నాభిన్నం చేస్తున్న వడ్డీ వ్యాపారులు....



**ఆలేరు అక్టోబర్ 28.(అఖండభూమి న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు కేంద్రంగా తమ అవసరాల కోసం అమాయక ప్రజలకు తమ అవసరాల కోసం అధిక వడ్డీలకు అప్పులు ఇస్తూ, పేద ప్రజల రక్తాన్ని జలగల్లా పిలుస్తూ పేద కుటుంబాలను చిన్నబిన్నం చేస్తున్నారు. కొంతమంది వడ్డీ వ్యాపారులు పేదల భూములను, ఆస్తులను ముందుగా తమ పేరుపై మార్చుకొని, ఐదు నుండి 10% వరకు వడ్డీ తీసుకుంటున్నారు. తమ కుటుంబ అవసరాల కోసం వడ్డీకి తీసుకున్న పేదలు ఆ వడ్డీ ఒకటి, రెండు సంవత్సరాలు ఆగేసరికి అసలు కంటే వడ్డీ అధికం కావడంతో పేదలు తమ విలువైన ఆస్తులను, బంగారాన్ని కోల్పోవడంతో పాటు తిరిగి అసలు, వడ్డీ కోసం బాధితులపై తిరిగి ఒత్తిడి చేస్తూ, వారి కుటుంబాలను చిన్నబిన్నం చేస్తున్నాయి. ఆలేరు కేంద్రంగా అనేకమంది వడ్డీ వ్యాపార వృత్తిపై జీవిస్తున్నారు. ఎండనక, వాననక, చలనక కష్టపడి పనిచేస్తున్న పేదలు కడుపునిండా తినడానికి తిండి లేని పరిస్థితులలో, వడ్డీ వ్యాపారం పై జీవిస్తున్న వారు మాత్రం రాజ భోగాలు అనుభవిస్తున్నారు. ఆలేరు కేంద్రంగా పనిచేసిన వడ్డీ వ్యాపారులు అనేకమంది హైదరాబాద్ మహా నగరాలలో సైతం తమ వ్యాపారాన్ని విస్తరించడం గమనార్హం. ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా అధిక వడ్డీ వసూలు చేస్తున్న, వడ్డీ వ్యాపారులపై అధికారులు చర్యలు తీసుకుని పేద ప్రజలకు అండగా నిలవాలని ప్రజలు కోరుకుంటున్నారు....

## కామారెడ్డి పట్టణ ఎస్టి మోర్చా కార్యవర్గ ఎన్నిక



**అక్టోబర్ 28 (అఖండ భూమి న్యూస్):** కామారెడ్డి ఎమ్మెల్యే కాటిపల్లి వెంకటరమణ రెడ్డి ఆదేశాల మేరకు కామారెడ్డి జిల్లా బీజేపీ కార్యాలయంలో నేడు కామారెడ్డి పట్టణ బీజేపీ ఎస్టి మోర్చా నూతన కార్యవర్గాన్ని బీజేపీ ఎస్టి మోర్చా పట్టణ అధ్యక్షుడు వినోద్ మంగళవారం ప్రకటించడం జరిగింది. ఉపాధ్యక్షులుగా: కె.రాములు, కె.ప్రవీణ్, కె.ప్రశాంత్,రాథోడ్ అనిల్, బి.నవీన్.ప్రధాన కార్యదర్శులుగా: కె.నవీన్. కార్యదర్శిలుగా: బి.రవి, బి. సంజు, కె.ఆనంద్, కె. రవీందర్. క్యాషియర్ గా: కె.గంగాధర్ లను నియమిస్తున్నట్టు తెలియజేశారు. పట్టణ బీజేపీ ఎస్టి మోర్చా నూతన కార్యవర్గాన్ని పట్టణ బీజేపీ అధ్యక్షుడు మోటూరి శ్రీకాంత్ శాలువాలతో సన్మానం చేయటం జరిగింది. బీజేపీ పార్టీ సిద్ధాంతాలకు అనుగుణంగా పని చేస్తూ పార్టీ పటిష్టతకు అందరం కలిసి ముందుకు సాగాలని అన్నారు.

అఖండ భూమి
బుధవారం 29-10-2025

# ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలి

జనసేన పార్టీ నర్సీపట్నం నియోజకవర్గ ఇన్చార్జ్ సూర్యచంద్ర




**నాతవరం అక్టోబర్ 28 (అఖండ భూమి న్యూస్):** మొంథా తుపాన్ నేపథ్యంలో సర్సీపట్నం నియోజకవర్గ ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జనసేన పార్టీ నర్సీపట్నం నియోజకవర్గ ఇన్చార్జ్, బీసీ కార్పొరేషన్ స్టేట్ డైరెక్టర్ రాజాన వీరసూర్యచంద్ర కోరారు. మంగళవారం నాతవరం మండలం శరభవరం ఏలేరు కాలువను పరిశీలించి అక్కడి ప్రజలతో మాట్లాడారు. ఏలేరు కాలువ ఉదృతంగా ప్రవహిస్తున్నందున ప్రజలు సురక్షిత ప్రాంతాలకు, ప్రభుత్వం ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రాలకు వెళ్లాలని సూచించారు. తుపాన్ నేపథ్యంలో ఏ ఒక్కరికి ప్రాణహాని జరగకూడదనే సంకల్పంతో ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ అధికార యంత్రాంగానికి ప్రత్యేక ఆదేశాలు జారీ చేశారన్నారు. తుపాన్ తీరం దాటే సమయంలో దాటిన తర్వాత అత్యంత వేగంగా గాలులు వీయనున్నాయని, వర్షపాతం అత్యధికంగా నమోదు కానుండటంతో ప్రజలందరిని అప్రమత్తం చేయాలని అధికారులకు సూచించారు. నియోజకవర్గ ప్రజలందరూ సురక్షిత ప్రాంతాల్లో ఉండేలా చూడాలని, అత్యవసర పరిస్థితుల్లో తప్ప ఎవరూ బయటకు రాకూడదన్నారు. లోతట్టు ప్రాంతాల ప్రజలు, గుడిసెలు, పాత శిధిల భవనాల్లో ఉన్న ప్రజలను ప్రభుత్వం ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రాలకు తరలించాలని, పునరావాస కేంద్రాలలో మెరుగైన వసతులు కల్పించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా ఉ పాధ్యక్షులు వూడి చక్రవర్తి, జిల్లా సెక్రటరీలు అల్లాడ సురేష్, పంచాడ హరినాధ్, నాతవరం మండల జనసేన పార్టీ అధ్యక్షులు వెలగల వెంకటరమణ, సీనియర్ నాయకులు వర్రె నరసింహ తదితరులు పాల్గొన్నారు.

## తుఫాన్ ప్రభావాన్ని ఎదుర్కోవటానికి అప్రమత్తంగా ఉన్న విద్యుత్ శాఖ



**కాట్రేనికోన అక్టోబర్ 28 (అఖండ భూమి న్యూస్):** కాట్రేనికోన మండల పరిధిలో తుపాన్ ప్రభావం కారణంగా విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగకుండా ప్రభుత్వం చర్యలు చేపట్టింది. సుమారు 150 మంది విద్యుత్ సిబ్బందిని రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల వారిని రంగంలోకి దించింది. అలాగే అన్ని ప్రభుత్వ, ప్రయివేట్ సంస్థలకు, గృహ విద్యుత్ వినియోగదారులకు ఇబ్బందులు కలగకుండా కాట్రేనికోన విద్యుత్ శాఖ ఏఈ శ్రీనివాస్ పర్యవేక్షణలో సిబ్బంది గ్రామాల్లో పర్యటిస్తున్నారు. తుపాను ముందస్తు చర్యల్లో భాగంగా జేసీబీలు, ట్రాక్టర్లు, చెట్లు కోసే యంత్రాలు, 100 విద్యుత్ స్తంభాలను అందుబాటులో ఉంచామన్నారు.

## వలస వచ్చిన మత్యకార కుటుంబాలను సురక్షిత ప్రాంతాలకు తరలించిన అధికారులు..




**కాట్రేనికోన అక్టోబర్ 28 (అఖండ భూమి న్యూస్):** మొంథా తుఫాన్ హెచ్చరికల నేపథ్యంలో డాక్టర్ బీ ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా కాట్రేనికోన మండలం గచ్చకాయలపొర గ్రామంలో ముమ్మిడివరం సి.ఐ. ఎం.మోహన్ కుమార్, కాట్రేనికోన ఎస్.ఐ. ఐ.అవినాష్ లు స్థానిక రెవిన్యూ అధికారులతో కలసి గ్రామస్తులతో సమావేశమయ్యారు. తీర ప్రాంతం కావడంతో తుఫాను ప్రభావితం ఎక్కువగా ఉంటుందని, తక్షణమే ఖాళీ చేసి సురక్షిత ప్రాంతాలకి వెళ్ళవలసింది గా సూచించారు. తాము తమ నివాశ గృహాలను వదిలి రామంటున్న ప్రజలకి పోలీసులు నచ్చచెప్పి గచకయలపొర తుఫాను షెల్టరుకు తరలించినారు.

## మొంథా తుఫాను పై ప్రజలు జాగ్రత్త గా ఉండాలి

దేవలూటి శంకర్

రజక విద్యా సేవా సంక్షేమ సంఘం ఆంధ్రప్రదేశ్ తెలంగాణ రాష్ట్రాల అధ్యక్షులు



**యర్రగొండపాలెం అక్టోబర్ 28 (అఖండ భూమి న్యూస్):** మొంథా తుఫాను పై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని రజక విద్యా సేవా సంక్షేమ సంఘం ఆంధ్రప్రదేశ్ %డ% తెలంగాణ రాష్ట్రాల అధ్యక్షులు దేవలూటి శంకర్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.ఈ సందర్భంగా దేవలూటి శంకర్ మాట్లాడుతూ తుఫాను కారణంగా అధిక వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో ప్రజలు జాగ్రత్త గా ఉండాలని తెలిపారు. గ్రామాలలో చెరువులు, నీటి కుంటలు, వాగులు వద్దకు చేపల వేటకు వెళ్లరాదని సూచించారు. ప్రజలు ఇళ్లలోనే సురక్షితంగా ఉండాలన్నారు. మొంథా తుపాన్ పూర్తయ్యే వరకు ప్రజలు తగు జాగ్రత్తలు పాటించాలని ఆయన తెలిపారు.తుఫాను సమయంలో విద్యుత్ తీగలు తెగిపోవడం, చెట్లు కూలడం, రహదారులు జారే అవకాశం ఉందని తెలిపారు. ప్రజలు అత్యవసరమైన పరిస్థితుల్లో మాత్రమే బయటకు రావాలని శంకర్ ప్రజలకు సూచించారు.

## మొంతా తుఫాన్ తో ఏపీ గిరిజన సమైక్య మహాసభల వాయిదా

ఏపీ గిరిజన సమాఖ్య జిల్లా ప్రధాన కార్యదర్శి "కూడా రాధాకృష్ణ"



**కొయ్యూరు అల్లూరి జిల్లా అక్టోబర్ 28 (అఖండ భూమి న్యూస్):** అల్లూరి జిల్లా మారేడుమిల్లిలో ఈనెల 30న నిర్వహించే ఏపీ గిరిజన సమైక్య జిల్లా మహాసభలు మొంతా నేపథ్యంలో తాత్కాలికంగా వాయిదా వేయడం జరిగిందని గిరిజన సమైక్య జిల్లా ప్రధానకార్యదర్శి కూడా రాధాకృష్ణ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గిరిజన సమైక్య జిల్లా మహాసభలు పై రాష్ట్ర, జిల్లా నాయకత్వంతో సంభాషించి అనంతరం మహాసభల యొక్క తేదీలను ప్రకటిస్తామని తెలిపారు. వచ్చే గిరిజన సమైక్య జిల్లా మహాసభలు మారిడిమిల్లిలోనే నిర్వహిస్తామని తెలియజేశారు .

## మొంతా తుఫాన్ వల్ల సెల్ఫ్ డిఫెన్స్ శిక్షణ తరగతులు వాయిదా

పాండు కరాటే అకాడమీ చీఫ్ ఇన్ స్ట్రక్టర్ ఎగ్జామినర్ "బాకూరు పాండురాజు "



**కొయ్యూరు అల్లూరి జిల్లా అక్టోబర్ 28 (అఖండ భూమి న్యూస్):** బంగాళాఖాతంలో ఏర్పడిన మొంతా తుఫాన్ కారణంగా అల్లూరి జిల్లాలో డిగ్రీ కాలేజీల్లో నిర్వహించే సెల్ఫ్ డిఫెన్స్ శిక్షణా తరగతులు 28,29,30, తేదీల్లో తాత్కాలికంగా వాయిదా వేయడం జరిగిందని పాండు కరాటే అకాడమీ చీఫ్ ఇన్స్ట్రక్టర్ ఎగ్జామినర్ బాకూరు పాండురాజు తెలిపారు. మంగళవారం స్థానిక విలేకరులకు విడుదల చేసిన ప్రకటనలో బాకురు పాండురాజు మాట్లాడుతూ జిల్లాలో పాడేరు, మర్రి పాలెం, చింతపల్లి, గురుకుల మహిళా కాలేజ్ విద్యార్థులకు నిర్వహించే శిక్షణ తరగతులు వర్షాల వల్ల రద్దు చేయడం జరిగింది అన్నారు. ఈ శిక్షణా తరగతులు పాడేరు డిగ్రీ కాలేజీ ప్రిన్సిపల్ డాక్టర్ చిట్టిఅబ్బాయి ప్రత్యేక స్వరముతో డిగ్రీ కాలేజ్ విద్యార్థులకు ఈ శిక్షణా తరగతులు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.

# మానవత్వం మూర్తిరూపం కంబాల శ్రీనివాసరావు

వైద్య ఖర్చులకు ?5,000 సహాయం శివాలయ అభివృద్ధికి లక్ష రూపాయల విరాళం




**గోకవరం, అక్టోబర్ 28 (అఖండ భూమి న్యూస్):** తూర్పుగోదావరి జిల్లా మానవతా విలువలకు ప్రాధాన్యం ఇచ్చే విశ్వహిందూ ధర్మపరిరక్షణ రామసేన అధ్యక్షులు, బీజేపీ నాయకులు శ్రీ కంబాల శ్రీనివాసరావు రెండు సందర్భాల్లో తన సేవా మనసును చాటుకున్నారు. గోకవరం గ్రామానికి చెందిన రాపాక మురళి అనే వ్యక్తి గుండె సమస్యతో బాధపడుతున్న విషయం తెలిసిన అనంతరం, ఆయన వైద్య ఖర్చులకు ఆర్థిక సహాయం అందించాలని మురళి చెల్లెలు కంబాల శ్రీనివాసరావుని కలిసారు. సంఘటనపై స్పందించిన శ్రీనివాసరావు వెంటనే ?5,000 రూపాయలు నగదు సహాయం అందజేసి మానవతా విలువలకు నిదర్శనంగా నిలిచారు. ఈ కార్యక్రమంలో రామసేన సభ్యులు, బీజేపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు. స్థానికులు శ్రీనివాసరావు సహృదయతను ప్రశంసించారు. తూర్పు గోదావరి జిల్లా రాజానగరం మండలం తోకాడ గ్రామంలోని శివాలయ అభివృద్ధి నిమిత్తం కంబాల శ్రీనివాసరావు మరోసారి ఉదారత చూపించారు. గతంలో గ్రామానికి వచ్చినప్పుడు ఆలయ కమిటీ సభ్యులు, గ్రామస్తులు ఆలయ అభివృద్ధి కోసం సహాయం చేయాలని ఆయనను కోరగా, ఆయన హామీ ఇచ్చారు. ఆ హామీని నెరవేర్చుతూ సోమవారం ఆయన ?1,00,000 (ఒక లక్ష రూపాయలు) విరాళాన్ని చెక్కు రూపంలో ఆలయ కమిటీ సభ్యులు ూ వేగిసెట్టి చక్రం, సత్తిబాబు, దుర్గారావు మరియు గ్రామ ప్రజలకు సీఎండీ కార్యాలయంలో అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడిన ఆయన, "దైవ సేవ అంటే సమాజ సేవే. ఆలయ అభివృద్ధి ద్వారా గ్రామంలో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంటుంది. అందుకు నాకు సహాయం చేయడం ఆనందంగా ఉంది" అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రామసేన సభ్యులు, బీజేపీ నాయకులు మరియు స్థానిక భక్తులు పాల్గొన్నారు.

# రంపచోడవరం కేంద్రంగా ప్రత్యేక గిరిజన జిల్లా ఏర్పాటు చేయాలని డిమాండ్ ఆదివాసీ గిరిజన సంఘం పిలుపు




**రంపచోడవరం, అక్టోబర్ 28 (అఖండ భూమి న్యూస్):** అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం కేంద్రంగా ప్రత్యేక గిరిజన జిల్లా ఏర్పాటు చేయాలని ఆదివాసీ గిరిజన సంఘం గట్టిగా డిమాండ్ చేసింది. సంఘం జిల్లా కార్యాలయంలో జిల్లా అధ్యక్షులు ఈతపల్లి సిరిమల్లి రెడ్డి ఆధ్వర్యంలో ముఖ్య కార్యకర్తల సమావేశం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా అధ్యక్షులు మాట్లాడుతూ, "రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో ప్రకటించిన ప్రత్యేక గిరిజన జిల్లా ఏర్పాటు హామీని వెంటనే అమలు చేయాలి. రంపచోడవరం కేంద్రంగా ప్రత్యేక జిల్లా ఏర్పడితేనే గిరిజనుల సమస్యలు సమర్థవంతంగా పరిష్కారమవుతాయి" అని తెలిపారు. ఆయన ఇంకా వివరిస్తూ ూ పోలవరం ప్రాజెక్ట్ నిర్వాసితుల సమస్యల పరిష్కారానికి కూడా రంపచోడవరం జిల్లా కేంద్రం కీలకం అవుతుందని, ఏజెన్సీ ప్రాంతాల్లో ఎన్నో దశాబ్దాలుగా పరిష్కారం కాని సమస్యలు నేటికీ కొనసాగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. "రైతులకు గిట్టుబాటు ధర లేకపోవడం, రోడ్లు, మౌలిక వసతులు, విద్య, వైద్యం రంగాల నిర్లక్ష్యం, శిశు మరణాలు, మహిళలపై అన్యాయం ూ ఇవన్నీ ప్రభుత్వ నిర్లక్ష్యానికి నిదర్శనాలు" అని వ్యాఖ్యానించారు. జిల్లా కలెక్టర్ లేదా ఇతర ఉన్నతాధికారులను కలవాలంటే గిరిజనులు కిలోమీటర్ల దూరం ప్రయాణించి ఖర్చు పెట్టి వెళ్లాల్సి వస్తుందని, అందుకే ప్రత్యేక జిల్లా ఏర్పాటు అత్యవసరమని సిరిమల్లి రెడ్డి గారు స్పష్టం చేశారు. ప్రభుత్వం ఇప్పటివరకు కేవలం ప్రకటనలకే పరిమితమైందని, అభిప్రాయ సేకరణ పేరుతో కాలయాపన చేస్తోందని విమర్శించారు. "ఏజెన్సీ ప్రాంతాన్ని రాజమండ్రి జిల్లాలో విలీనం చేస్తారన్న ప్రచారం గిరిజనుల్లో ఆందోళన కలిగిస్తోంది. ప్రభుత్వం ఆ ఆలోచనను వెంటనే విరమించుకోవాలి, లేదంటే ఆదివాసీల ఆగ్రహాన్ని ఎదుర్కోవలసి వస్తుంది" అని హెచ్చరించారు. చివరిగా, "ప్రత్యేక ఆదివాసి జిల్లా సాధన కోసం అన్ని ఆదివాసి సంఘాలు, రాజకీయ పార్టీలు, స్వచ్ఛంద సంస్థలు, ప్రజాసంఘాలు కలిసి ఒకే వేదికపై ఐక్యంగా పోరాడాలి" అని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో జిల్లా నాయకులు సాదల విద్యాసాగర్ రెడ్డి, కంభం శాంతిరాజు, తీగల శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# ఏలేరు దిగువ ప్రాంతాల్లో అప్రమత్తత అవసరం.... జ్యోతుల నవీన్

ఇర్రిపాకలో ఏటిగట్టుకు పటిష్ట చర్యలు




**కాకినాడ జిల్లా జగ్గంపేట అక్టోబర్ 28 (అఖండ భూమి న్యూస్):** ఏలేరు జలాశయానికి ఇన్ ఫ్లో పెరిగే అవకాశం ఉందని, కావున దిగువ ప్రాంతాల్లో అధికారులంతా అప్రమత్తంగాజగ్గంపేట నియోజకవర్గ అభివృద్ధి కమిటీ చైర్మన్, కాకినాడ జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్ ఆదేశించారు. మంగళవారం ఇరిగేషన్, మండల ప్రత్యేక అధికారులు, తహశీల్దార్లతోజగ్గంపేట మండలం ఇర్రిపాక లోని ఏలేరు ఏటిగట్లను ప్రతిష్ట పరిచే చర్యలను దగ్గరుండి పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏలేరు ప్రాజెక్టు ఎగువ ప్రాంతాల నుంచి ఎక్కువ మొత్తంలో నీరు చేరుతుండడంతో ప్రాజెక్టు నుంచి అధిక శాతం నీరు విడుదల చేసే అవకాశం ఉందన్నారు. ఈ నేపథ్యంలో అధికారులంతా అప్రమత్తంగా ఉండాలన్నారు. ఏలేరు, సుద్దవాగు ప్రభావిత మండలాల్లో తాహశీల్దార్లు మరింత అప్రమత్తంగా ఉండాలన్నారు.కిర్లంపూడిమండలంలోని విఆర్ఓలు హెడ్ క్వార్టర్లోఉండి ఎటువంటి సంఘటన జరిగిన వెంటనే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకురావాలన్నారు. ఎక్కడా ఏ చిన్న ఇబ్బంది జరగకుండా పకడ్బందీగా చర్యలు తీసుకోవాలన్నారు. ముంపు ప్రభావిత ప్రాంతాల్లోని ప్రజలను పునరావస కేంద్రాలకు తరలించాలన్నారు. అవసరమైన చోట రిలీఫ్ కేంద్రాలు ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని నవీన్ ఆదేశించారు. బలహీనంగా ఉన్న గట్లను ముందే గుర్తించి అవసరమైన ముందస్తు చర్యలు చేపట్టాలన్నారు. ముంపు ప్రాంతాల పరిధిలో గర్భిణీలు, బాలింతలు, వృద్ధులు, పిల్లలను ముందుగానే ఆసుపత్రులకు తరలించడం తోపాటు ముంపు గ్రామాల ప్రజలను రిలీఫ్ కేంద్రాలకు తరలించాలని ఆయన ఆదేశించారు. ముంపు ప్రభావిత ప్రాంతాల్లో తాగునీటికి ఇబ్బంది లేకుండా పటిష్టమైన చర్యలు తీసుకోవాలన్నారు. ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని ఆయన కోరారు. ఎట్టి పరిస్థితుల్లోనూ ప్రజలు ఇబ్బంది పడకుండా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులను నవీన్ ఆదేశించారు.ప్రమాద స్థాయిలో ఏలేరు నీటిమట్టంఇటీవల కురుస్తున్న భారీ వర్షాలకు ఏలేరు రిజర్వాయర్కు వరద నీరు చేరడంతో నీటి మట్టం ప్రమాద స్థాయికి చేరుకుంది. అని ఏలేరు పరివాహ ప్రాంతాలని అప్రమత్తంగా ఉండాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో రమేష్, ఎస్సై రఘునాథరావు, భూ పాలపట్నం ప్రసాద్, జ్యోతుల సత్యమూర్తి, వీఆర్వో, మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి పథకం ఫీల్డ్ అసిస్టెంట్ అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

## సేవా, సద్భావనలో అగ్రగామి కంబాల శ్రీనివాసరావు

ఆంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్ఠ ఆహ్వానం స్వీకరణ గర్భిణీలకు పాలు, పండ్లు పంపిణీతో సేవా స్ఫూర్తి






**గోకవరం, అక్టోబర్ 28 (అఖండ భూమి న్యూస్):** తూర్పుగోదావరి జిల్లా ధార్మికత, సేవా భావం, సామాజిక చైతన్యం కలగలసిన వ్యక్తిగా విశ్వహిందూ ధర్మపరిరక్షణ రామసేన అధ్యక్షుడు మరియు భారతీయ జనతా పార్టీ నాయకుడు కంబాల శ్రీనివాసరావు మళ్లీ తన మానవతా మూర్తిత్వాన్ని చాటుకున్నారు. కాకినాడ జిల్లా ప్రత్తిపాడు మండలం చిన్న శంకర్లపాడు గ్రామంలో రామాలయం సమీపంలో నిర్మాణంలో ఉన్న 50 అడుగుల శ్రీ అభయ ఆంజనేయస్వామి విగ్రహ ప్రతిష్ట మహోత్సవం వచ్చే నెల 1వ తేదీన జరగనుంది. ఈ ప్రతిష్ఠోత్సవానికి కమిటీ తరపున ఏపూరి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో సభ్యులు గోకవరం తంటికొండ రోడ్డులోని సీఎండీ కార్యాలయానికి వచ్చి, కంబాల శ్రీనివాసరావును వ్యక్తిగతంగా కలసి ఆహ్వాన పత్రిక అందజేశారు. ఆహ్వానం స్వీకరిస్తూ ఆయన, "భగవంతుని సేవ అంటే ప్రజాసేవే. ఆంజనేయస్వామి విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమం ఆధ్యాత్మికంగా ప్రజల్లో భక్తి, ఐక్యతను పెంపొందిస్తుంది" అని పేర్కొన్నారు. ఇకపోతే, గోకవరం కమ్యూనిటీ హెల్త్ సెంటర్లో ఆయన ఆధ్వర్యంలో కొనసాగుతున్న సామాజిక సేవా కార్యక్రమం ఈ మంగళవారం కూడా యధావిధిగా జరిగింది. గత రెండేళ్లుగా ప్రతి మంగళవారం అక్కడ చికిత్స కోసం వచ్చే గర్భిణీలు మరియు రోగులకు పాలు, పండ్లు, రొట్టెలను ఉచితంగా పంపిణీ చేస్తూ కంబాల శ్రీనివాసరావు తన సేవా మనసును నిరంతరం చాటుకుంటున్నారు. ఈ కార్యక్రమంలో విశ్వహిందూ ధర్మపరిరక్షణ రామసేన సభ్యులు, బీజేపీ నాయకులు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు. లబ్ధిదారులు ఆయన సేవా కార్యక్రమాన్ని ప్రశంసించారు. ధార్మిక సేవలోనూ, మానవతా సేవలోనూ ముందుండి నడిపిస్తున్న కంబాల శ్రీనివాసరావు ూ సమాజానికి స్ఫూర్తి ప్రదాతగా నిలుస్తున్నారు.

## శ్రీశైలం దేవస్థానంలోసాంస్కృతిక కార్యక్రమాలు




**శ్రీశైలం అక్టోబర్ 28 (అఖండ భూమి న్యూస్):** దేవస్థానము నిర్వహిస్తున్న ధర్మపథంలో భాగంగా నిత్యకళారాధన కార్యక్రమంలో భాగంగా విభూది లోవరాజు మరియు వారి బృందం, రాజమండ్రీదక్షయజ్ఞంపై బుర్రకథ కార్యక్రమం ఏర్పాటు చేయబడింది. ఆలయ దక్షిణ మాడవీధిలోని నిత్యకళారాధన వేదిక వద్ద ఈ రోజు సాయంకాలం ఈ బుర్రకథ కార్యక్రమం ఏర్పాటు చేయబడింది. ఈ బుర్రకథకు రాము, శాంతారామ్లు సహాయకులుగావ్యవహరిస్తున్నారు. కాగా ఈ నిత్య కళారాధనలో ప్రతి రోజూ హరికథ, బుర్రకథ,సంప్రదాయ నృత్యం, వాయిద్య సంగీతం,భక్తిరంజని లాంటి కార్యక్రమాలు ఏర్పాటు చేయబడుతున్నాయి. శ్రీ స్వామిఅమ్మవార్లకు ఆయా కైంకర్యాలన్నీ పరిపూర్ణంగా జరగాలని మరియు ప్రాచీన సంప్రదాయ కళల పరిరక్షణలో భాగంగా ఈ ధర్మపథం కార్యక్రమాలు నిర్వహించబడుతున్నాయి. శ్రీ స్వామిఅమ్మవార్లకు ఆయా కైంకర్యాలన్నీ పరిపూర్ణంగా జరగాలని మరియు ప్రాచీన సంప్రదాయ కళల పరిరక్షణలో భాగంగా ఈ ధర్మపథం కార్యక్రమాలు నిర్వహించబడుతున్నాయి.

## శ్రీశైలం దేవస్థానంలోనందీశ్వరస్వామికి విశేషపూజ



**శ్రీశైలం అక్టోబర్ 28 (అఖండ భూమి న్యూస్):** లోక కల్యాణం కోసం దేవస్థానం ఆలయప్రాంగణంలోని నందీశ్వర స్వామికి శనగల బసవన్న స్వామివారికి విశేషార్చనలను నిర్వహించనున్నది. ప్రతి మంగళవారం మరియు త్రయోదశి రోజున దేవస్థానసేవగా (సర్కారీసేవగా) ఈ కైంకర్యం జరిపించబడుతోంది. ప్రదోషకాలంలో అనగా సాయంసంధ్యాసమయంలో ఈ విశేషపూజలు నిర్వహించడం జరుగుతోంది. ఈ విశేషార్చనలో ముందుగా లోకక్షేమాన్ని కాంక్షిస్తూ దేశం శాంతిసౌభాగ్యాలతో విలసిల్లాలని, ప్రకృతి వైపరీత్యాలు సంభవించకుండా సకాలంలో తగినంత వర్షాలు కురిసి, పంటలు బాగా పండాలని, పాడి సమృద్ధిగా ఉండాలని, జనులకు ఆయురారోగ్యాలు కలిగి వారికి అకాలమరణాలు రాకుండా ఉండాలని, దేశంలో అగ్నిప్రమాదాలు, వాహన ప్రమాదాలు మొదలైనవి జరగకుండా ఉండాలని, జనులందరూ సుఖశాంతులతో ఉండాలంటూ అర్చకస్వాములు, వేదపండితులు సంకల్పాన్ని చెప్పడం జరుగుతుంది. అనంతరం కార్యక్రమం నిర్విఘ్నంగా జరిగేందుకుమహాగణపతిపూజను జరిపించబడుతుంది. ఆ తరువాత నందీశ్వరస్వామికి శాస్త్రోక్తంగా పంచామృతాలతోనూ, ఫలోదకాలతో హరిద్రోదకం, కుంకుమోదకం, గంధోదకం, భస్మోదకం, రుద్రాక్షోదకం, బిల్వోదకం, పుష్పోదకం, సువర్ణోదకం మరియు మల్లికాగుండంలోని శుద్ధజలంతో అభిషేకం నిర్వహిస్తారు. తరువాత నందీశ్వరస్వామికి అన్నాభిషేకం నిర్వహించబడుతుంది. వృషభసూక్తం మొదలైన వేదమంత్రాలతో శాస్త్రోక్తంగా ఈ విశేషాభిషేకాన్ని చేయడం జరుగుతుంది. తరువాత నందీశ్వరస్వామివారికి నూతనవస్త్ర సమర్పణ, విశేషపుష్పార్చనలను చేస్తారు. అనంతరం నానబెట్టిన శనగలను నందీశ్వరస్వామికి సమర్పించడం జరుగుతుంది. చివరగా స్వామికి నివేదన సమర్పించబడుతుంది

## యల్లమిల్లి మాదిగ దండోరా కాలనీలో సొంత నిధులతో రోడ్డు వేయించిన సుంకవిల్లి వీర వెంకట సత్యనారాయణ




**కాకినాడ జిల్లా గండేపల్లి అక్టోబర్ 28 (అఖండ భూమి న్యూస్):** గండేపల్లి మండలం యల్లమిల్లి గ్రామ మాదిగ దండాల కాలనీలో ముంతా తుఫాన్ ఎఫెక్ట్ తో కాలనీలో రోడ్డు అస్తవ్యస్తంగా తయారై డ్రైనేజీల్లో మురుగునీరు నిల్వ ఉండి దుర్గన్న పరిస్థితుల్లో ఉన్న కాలనీవాసులకు యల్లమిల్లి గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు సుంకవిల్లి సత్యనారాయణ (యల్లమిల్లి సీఎం) సొంత నిధులతో రోడ్డు వేయించి డ్రైనేజీలు శుభ్రం చేయించారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ మా ప్రియతమ నాయకులు జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ స్ఫూర్తితో గ్రామంలో తుఫాన్ ఎఫెక్ట్తో ఇబ్బంది పడుతున్న మాదిగదండోరా కాలనీ వాసులను అన్ని విధాల ఆదుకోవాలని ఉద్దేశంతో ఈ కార్యక్రమం చేపట్టడం జరిగిందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్యదర్శి సత్యనారాయణ, విలేజ్ రెవెన్యూ ఆఫీసర్ గణపతి, గండేపల్లి మండల తెలుగుదేశం పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షులు చీకట్ల నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# తొండంగి మండలంలోని వరద ప్రభావిత ప్రాంతాలలో పర్యటించిన ఎంపీ సానా సతీష్, ఎమ్మెల్సీ రాజశేఖర్, జిల్లా టిడిపి అధ్యక్షులు నవీన్, మాజీ ఎమ్మెల్యే ఎస్ వి ఎస్ ఎన్ వర్మ





**కాకినాడ జిల్లా అక్టోబర్ 28 (అఖండ భూమి న్యూస్):** మొంత తుఫాను కారణంగా కాకినాడ జిల్లాలో నెలకొన్న పరిస్థితులపై ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు, తెలుగుదేశం పార్టీ నాయకత్వం అత్యవసరంగా రంగంలోకి దిగింది. కాకినాడ జిల్లా టీడీపీ అధ్యక్షులు జ్యోతుల నవీన్ రాజ్యసభ సభ్యులు (ఎంపీ) సానా సతీష్ , ఎమ్మెల్సీ పేరాబత్తుల రాజశేఖర్, మాజీ ఎమ్మెల్యే ఎస్.వి.ఎస్.ఎన్. వర్మ , కాకినాడ పార్లమెంట్ లో తుఫాను తీవ్రత ఎక్కువగా ఉన్నందున తొండంగి మండలంలోని తీర ప్రాంతాలలో విస్తృతంగా పర్యటించారు. టీడీపీ బృందం మొదటగా కొన పాపపేట వద్ద సముద్ర తీర ప్రాంతాలలో అలల ఉధృతిని, ముంపుకు గురవుతున్న లోతట్టు ప్రాంతాలను క్షుణ్ణంగా పరిశీలించింది. అనంతరం, తుఫాను కారణంగా తరలించబడిన కుటుంబాలు తలదాచుకుంటున్న పునరావాస కేంద్రాలకు వెళ్లి, బాధితులతో మాట్లాడారు. ఈ సందర్భంగా జిల్లా టీడీపీ అధ్యక్షులు జ్యోతుల నవీన్ మాట్లాడుతూముఖ్యమంత్రి స్వయంగా తుఫాను సహాయక చర్యలను పర్యవేక్షిస్తున్నారు. వారి ఆదేశాల మేరకే ఎంపీ సానా సతీష్,, ఎమ్మెల్సీ రాజశేఖర్ , ఎస్ వి ఎస్ ఎన్ వర్మ , ముఖ్య నాయకులతో గారితో కలిసి తొండంగి మండలం లో పర్యటించడం జరిగింది. పునరావాస కేంద్రాలలో ఉన్న ప్రజలకు ఆహారం, మంచినీరు, వైద్య సదుపాయాలు వంటి అన్ని రకాల సౌకర్యాలు తక్కువ లేకుండా అందుతున్నాయా లేదా అని నిర్ధారించుకున్నాం. ఏ ఒక్కరికీ ఇబ్బంది కలగకుండా చూడటం మా ప్రధాన లక్ష్యం పర్యటనలో భాగంగా, తుఫాను సమయంలో మత్స్యకారులు తమ బోట్లను సురక్షితంగా నిలుపుదల చేసేందుకు శాశ్వత ప్రాతిపదికన స్థలం కేటాయించాలని చేసిన విజ్ఞప్తిని టీడీపీ నేతలు సావధానంగా విన్నారు. ఈ అంశంపై ఎంపీ సానా సతీష్ స్పందిస్తూ: "మత్స్యకారుల రక్షణ, వారి జీవనోపాధి మా ప్రభుత్వానికి అత్యంత ప్రాధాన్యత కలిగిన విషయం. వారి డిమాండ్‌ను మేము గమనించాము. వెంటనే జ్యోతుల నవీన్ , రాజశేఖర్ పేరబత్తుల వర్మ గారితో కలిసి ప్రభుత్వానికి నివేదిక అందజేసి, ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపేలా చర్యలు తీసుకుంటాం. తుఫాను వలన జరిగిన నష్టాన్ని అంచనా వేసి, బాధితులకు తగిన పరిహారం అందేలా కృషి చేస్తాం. ఎమ్మెల్సీ పేరాబత్తుల రాజశేఖర్ , మాజీ ఎమ్మెల్యే వర్మ మాట్లాడుతూ, ప్రతిపక్షంలో ఉన్నప్పుడు సైతం ప్రజల పక్షాన నిలబడిన టీడీపీ, అధికారంలోకి వచ్చాక కూడా అదే నిబద్ధతతో పనిచేస్తుందని, ఏ కష్టం వచ్చినా ప్రజలకు అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా టీడీపీ ఉపాధ్యక్షులు కోర్పు సాయి తేజ, భూపాలపట్నం ప్రసాద్, అనుకుల శ్రీకాంత్, తూము కుమార్, యనమల రాజేష్ తదితర ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# పేట పురపాలక సంఘంలో అక్రమ నిర్మాణాల పర్వం..

టౌన్ ప్లానింగ్ సూపర్వైజర్పై తీవ్ర ఆరోపణలు





**చిలకలూరిపేట అక్టోబర్ 28 (అఖండ భూమి న్యూస్):** మునిసిపాలిటీలో టౌన్ ప్లానింగ్ విభాగం అవినీతి ప్లానింగ్ విభాగంగా మారిపోయింది. పట్టణంలో అనుమతి లేని నిర్మాణాలను అడ్డుకోవలసిన పట్టణ ప్రణాళికా విభాగం అధికారులు సొమ్ములు డిమాండ్ చేస్తున్నారనే ఆరోపణలతో పాటుగా పట్టణంలో అక్రమ నిర్మాణాల వ్యవహారం తీవ్ర చర్చనీయాంశంగా మారింది. పురపాలక సంఘంలోని టౌన్ ప్లానింగ్ విభాగం, ముఖ్యంగా టౌన్ ప్లానింగ్ సూపర్వైజర్ తీరుపై పట్టణ ప్రజలు తీవ్ర స్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. పట్టణాభివృద్ధి, నిబంధనలను పక్కన పెట్టి, అక్రమ ఆదాయమే లక్ష్యంగా సూపర్వైజర్ వ్యవహరిస్తున్నారని ప్రజలు ఆరోపిస్తున్నారు.

**నిబంధనలకు విరుద్ధంగా భారీ నిర్మాణాలు**

కొన్ని నెలల క్రితం పట్టణంలోని ఒక ప్రముఖ ఆసుపత్రి కూల్చివేయబడిన స్థలంలో, ఎలాంటి ప్లాన్ ఆమోదం లేకుండానే సూపర్ మార్కెట్ నిర్మాణం జరుగుతోందని ఈ నిర్మాణం కోసం భారీ గుంతలు తవ్వుతున్నారు. ప్రస్తుతం తుఫానుల నేపథ్యంలో, చుట్టూ ఇళ్లు, పక్కనే ఆసుపత్రులు ఉన్న ప్రాంతంలో ఇటువంటి గుంతలు తవ్వడం వలన ఏదైనా ప్రమాదం సంభవిస్తే ఎవరు బాధ్యత వహిస్తారని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. భద్రతా ప్రమాణాలను, పురపాలక నిబంధనలను పూర్తిగా విస్మరించడంపై ప్రజల నుంచి తీవ్ర అభ్యంతరం వ్యక్తమవుతోంది.

**నందిపాడు రోడ్డులో అనుమానాస్పద నిర్మాణం**

ఇదే విధంగా, పట్టణంలోని నందిపాడు రోడ్డులో కూడా భారీ షెడ్డు నిర్మాణం అనుమతి తీసుకున్నారో లేదో తెలియకుండానే జరుగుతోందని ప్రజలు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. చిలకలూరిపేటలో ఇలాంటి నిబంధనలకు విరుద్ధమైన నిర్మాణాలు లెక్కకు మించి ఉన్నాయని పట్టణవాసులు పేర్కొంటున్నారు.

**కనబడని అక్రమాలు? కాసుల మత్తులో ఉన్నారా?**

పట్టణంలో బహిరంగంగా జరుగుతున్న ఈ అక్రమ నిర్మాణాలన్నీ టౌన్ ప్లానింగ్ సూపర్వైజర్‌కు కనబడట్లేదా? లేదా కనబడుతున్నా, అక్రమ కాసుల మత్తులో ఉండి చూసీచూడనట్లు వ్యవహరిస్తున్నారా? అని పట్టణ ప్రజలు సూటిగా ప్రశ్నిస్తున్నారు. అధికారుల అండదండలు లేకుండా ఇటువంటి భారీ అక్రమ నిర్మాణాలు జరగడం అసాధ్యమనేది ప్రజల అభిప్రాయం.

**తుఫానుపై శ్రద్ధకు బదులు ఆదాయంపై దృష్టి**

ప్రస్తుతం అధికార యంత్రాంగమంతా తుఫానుల నుండి ప్రజలను రక్షించడానికి, సహాయక చర్యలపై శ్రద్ధ పెట్టిన తరుణంలో, టౌన్ ప్లానింగ్ సూపర్వైజర్ మాత్రం అక్రమ ఆదాయంపై దృష్టి సారించారని తీవ్ర ఆరోపణలు వినిపిస్తున్నాయి. ప్రజల భద్రతకు, పట్టణ ప్రణాళికకు సంబంధించిన కీలక విభాగంలో బాధ్యతారాహిత్యం ప్రదర్శించడం పట్ల ప్రజలు ఆందోళన చెందుతున్నారు.

**తక్షణ చర్యలు తీసుకోవాలని డిమాండ్**

చిలకలూరిపేట పట్టణంలో జరుగుతున్న ఈ అక్రమ నిర్మాణాలపై, టౌన్ ప్లానింగ్ విభాగంలో జరుగుతున్న అవకతవకలపై సంబంధిత ఉన్నతాధికారులు తక్షణమే దృష్టి సారించి, సమగ్ర విచారణ జరిపించాలని పట్టణ ప్రజలు కోరుకుంటున్నారు. నిబంధనలను ఉల్లంఘిస్తున్న నిర్మాణాలు, వాటికి సహకరిస్తున్న అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు. లేదంటే, అక్రమ నిర్మాణాల వలన భవిష్యత్తులో పట్టణ ప్రజలకు పెను ప్రమాదాలు తప్పవని హెచ్చరిస్తున్నారు.

# పిట్టల వాని పాలెం మండలంలో పునరావాస కేంద్రాల్లో ప్రతిష్ట ఏర్పాట్లు







తాసిల్దార్ వెంకటేశ్వరరావు

ఎంపీడీవో సిహెచ్ శేఖర్

ఆర్ ఐ శ్రీనివాసరావు

**బాపట్ల జిల్లా క్రైమ్ బ్యూరో బడుగు కృష్ణ అక్టోబర్ 28 (అఖండ భూమి న్యూస్):** మొంథా తుఫాను హెచ్చరికల నేపథ్యంలో బాపట్ల నియోజకవర్గంలోని పిట్టల వాని పాలెం కర్లపాలెం బాపట్ల మండలాల్లోని పునరావాస కేంద్రాల్లో ప్రతిష్ట ఏర్పాట్లు చేశారు తాసిల్దార్ వెంకటేశ్వరరావు ఎంపీడీవో సిహెచ్ శేఖర్ ఏర్పాట్లను పరిశీలించారు. పిట్టల వాని పాలెం మండలం చందోలు గ్రామం నీలి బంగారయ్య జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కోమలి మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల బాగున్నావా వారి పాలెం మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల పిట్లవాని పాలెం జిల్లా పరిషత్ పాఠశాల మంతెన వారి పాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఖాజీపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల అలకాపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల అల్లూరు నత్తల వారి పాలెం రెడ్ల పాలెం మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల 14 గ్రామపంచాయతీలో ఏర్పాటుచేసిన పునరావాస కేంద్రాల్లో మంచినీటి వసతి విద్యుత్ సరఫరా చేసేందుకు ప్రత్యేకమైన మినీ జనరేటర్ ఏర్పాటు చేశారు అల్లూరు నత్తల వారి పాలెం చందోలు నీలి బంగారయ్య జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల భవన వారి పాలెం మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలోని పునరావాస కేంద్రాలకు ప్రజలు అధిక సంఖ్యలో చేరుకున్నారు ఈ సందర్భంగా తాసిల్దార్ ఎంపీడీవో మాట్లాడుతూ పిట్టలవానిపాలెం మూడు మండలాల్లో గ్రామ సచివాలయాల పరిధిలో తుఫాను ఎదుర్కొనేందుకు సామాగ్రి, సిబ్బంది అందుబాటులో ఉన్నాయా లేదా అని పరిశీలించడం జరిగిందన్నారు. అనుకోని సంఘటనలో విద్యుత్ స్తంభాలు, చెట్లు పడిపోవటం, వంటి చర్యలను ఎదుర్కొనేందుకు జెసిబి, నూతన విద్యుత్ స్తంభాలు, టార్చ్ లైట్ లు, రైన్ కోట్ లు లైఫ్ జాకెట్స్ అన్ని సిద్ధం చేసి ఉంచడం జరిగిందన్నారు. వృద్ధులు, చిన్నపిల్లలను, గర్భిణీలను, బాలింతలను పునరావస కేంద్రాలకు తరలించడం జరిగిందన్నారు ముఖ్యంగా చెరువు గట్టుపై నివాసముంటున్న ప్రజలను, ఎస్ టి కాలనీ ప్రజలను, పూరి గుడిసెల్లో నివాసముండే వారిని పునరావస కేంద్రాలకు తరలించి వారికి త్రాగునీరు ఆహారం ఔషధాలు అన్ని వస్తువులు కల్పించే విధంగా క్షేత్రస్థాయి అధికారులను నియమించడం జరిగిందన్నారు. తహసిల్దార్ వెంకటేశ్వరరావు, ఎంపీడీవో సిహెచ్ శేఖర్, ఆర్ ఐ కర్రీ శ్రీనివాసరావు వీఆర్వోలు జ్యోతి అరుణ వీర నాయుడు పంచాయతీ కార్యదర్శులు అంగన్వాడి ఆశ ఆరోగ్య కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మొంథా' తుఫాన్ ప్రభావం వలన నంద్యాల జిల్లా ప్రజలకు ఎస్పీ గారి అత్యవసర విజ్ఞప్తి

భారీ వాహనాలను రాత్రి 7 గంటల నుండి సురక్షితమైన ప్రాంతాలలో నిలుపుకోవాలి

అవసరమైతే తప్ప ప్రజలు బయటికి రావద్దు%.ప్రయాణాలు చేయరాదు.

వదంతులు సృష్టిస్తే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుంది.




**నంద్యాల జిల్లా శ్రీశైలం అక్టోబర్ 28 (అఖండ భూమి న్యూస్):** జిల్లా ఎస్పీ సునీల్ షెరాను ఐపీఎస్, వాతావరణ శాఖ సమాచారం ప్రకారం ఇప్పటికే నంద్యాల జిల్లాకు"మొంథా" తుఫాన్ ప్రభావం వలన ఆరెంజ్ అలర్ట్ ఇచ్చిన నేపథ్యంలో జిల్లాలో భారీగా వర్షాలు కురుస్తున్న సందర్భంగా పోలీస్ అధికారులు అప్రమత్తంగా ఉంటూ ప్రజలను ప్రమాదాల బారిన పడకుండా అప్రమత్తం చేసేలా చర్యలు తీసుకోవాలని జిల్లా ఎస్పీ సునీల్ షెరాన్ %×% ఐపీఎస్ అత్యవసరంగా ఈ మార్గదర్శకాలను జారీ చేశారు. జిల్లా ప్రజలకు,పోలీసు అదికారులకు ఎస్పీ ముఖ్యమైన సూచనలు జాతీయ రహదారులలో ప్రయాణించే భారీ వాహనాలను రాత్రి 7 గంటల నుంచి సురక్షితమైన ప్రాంతాలలో నిలుపుకోవాలి. రాత్రి ప్రయాణాలు చేయరాదు. విపరీతంగా వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో అత్యవసర పరిస్థితుల్లో తప్ప వర్షంలో బయటకు వెళ్లొద్దని అనవసర ప్రయాణాలు చేయవద్దు. భారీ వర్షం లేదా ఈదురుగాలుల సమయంలో ప్రజలు స్తంభాలు లేదా చెట్ల కింద నిలబడవద్దు. ముఖ్యంగా మట్టి మిద్దెలలో ఉన్న వారు శిథిలావస్థకు చేరుకున్న ఇళ్లలో ఉన్నవారు అప్రమత్తంగా ఉండాలి. వర్షం పడే సమయంలో సురక్షిత ప్రాంతాలకు వెళ్లాలి. నిరంతరం ప్రజలు అప్రమత్తంగా ఉంటూ ఏదైనా కాలువలు, వాగులు, వంకలు, నదులు ప్రమాదకర స్థాయిలో ఉంటే లేదా వరదలు వచ్చే అవకాశం ఉంటే, వెంటనే సంబంధిత స్థానిక పరిపాలనాధికారులకు అధికారులు, పోలీసు, రెవెన్యూ అధికారులు సమాచారం తెలియజేయాలని కోరారు. తుఫాన్ ప్రభావం విద్యుత్ అంతరాయం, ఇళ్లల్లోకి నీరు చేరడం, చెట్లు లేదా విద్యుత్ స్తంభాలు వైర్లు తెగిపోవడం, ఎవరైనా ప్రమాదంలో ఉన్న పోలీస్ టోల్ ఫ్రీ నెంబర్ 112 కు కాల్ చేసి తక్షణ సహాయం పొందవచ్చు. నంద్యాల జిల్లా ప్రజల భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇస్తూ ప్రతి ఒక్కరు జాగ్రత్తగా ఉండి పై సూచనలు పాటించి సహకరించాలని పోలీస్ అధికారులు విజ్ఞప్తి చేశారు.

# ఆశ్రమ పాఠశాలను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్



**తుగ్గలి అక్టోబర్ 28 (అఖండ భూమి న్యూస్):** మండల పరిధిలోని రాతన గ్రామం నందు ఉన్న ఆశ్రమ పాఠశాలను జిల్లా కలెక్టర్ డాక్టర్ సిరి ఆకస్మికంగా తనిఖీ చేశారు. పాఠశాలలో ఉన్న విద్యార్థిని , విద్యార్థులతో ముఖాముఖి నిర్వహించి ముచ్చటించారు. పాఠశాలలో నిర్వహిస్తున్న వంట గదులను తనిఖీ చేసి మెనూ ప్రకారం విద్యార్థులకు అందిస్తున్నారా లేదా అని ఆరా తీశారు. అనంతరం మండల పరిధిలోని ఎక్కువగా పండిస్తున్న ఉల్లి రైతులను ఆమె పరామర్శించారు. రైతులకు ఇంతకుముందే గిట్టుబాటు ధర కల్పించి రైతులను ఆదుకోవాలని ఉద్దేశంతో హెక్టార్కు 50 వేల రూపాయలు ప్రభుత్వం ఆర్థిక సహాయం చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యాధికారులు వ్యవసాయ అధికారులు రైతులు ఉన్నారు.

# బయలు వీరభద్రస్వామికి ప్రదోషకాల అభిషేకం



**శ్రీశైలం అక్టోబర్ 28 (అఖండ భూమి న్యూస్):** లోకకల్యాణం కోసం దేవస్థానం శ్రీశైలక్షేత్ర పాలకుడైన శ్రీబయలు వీరభద్రస్వామివారికి విశేషపూజలను జరిపించనున్నది. ప్రతీ మంగళవారం మరియు అమావాస్యరోజులలో బయలువీరభద్రస్వామివారికి ఈ విశేష అభిషేకం, అర్చనలను నిర్వహించబడుతున్నాయి. బయలువీరభద్రస్వామివారు శివభక్తగణాలకు అధిపతి. అదేవిధంగా శ్రీశైలక్షేత్రపాలకుడుగా క్షేత్రానికి ఆరుబయట ఉండి, ఎటువంటి ఆచ్ఛాదన, ఆలయం లేకుండగా బయలుగా దర్శనమిస్తాడు కనుక ఆయనకు బయలువీరభద్రస్వామి అని పేరు వచ్చింది. ప్రసన్నవదనంతో కిరీట మకుటాన్ని కలిగి దశభుజుడైన స్వామివారు పది చేతులలో వివిధ ఆయుధాలతో దర్శనమిస్తాడు. స్వామివారికి క్రిందివైపున కుడివైపు దక్షుడు, ఎడమవైపు భద్రకాళి దర్శనమిస్తారు. ఈ స్వామిని దర్శించినంత మాత్రానే ఎంతటి క్లిష్ట సమస్యలైనా తొలగిపోతాయని, వ్యాధులు నశించి ఆయురారోగ్యాలు చేకూరుతాయని ప్రసిద్ధి. ముఖ్యంగా ఆగమసంప్రదాయంలో క్షేత్రపాలక పూజకు చాలా విశేషస్థానం ఉంది. క్షేత్ర పాలకుడికి పూజలు చేయడం వలన ఆ క్షేత్రంలో ఉన్నటువంటి భక్తులు ఎటువంటి భయం,బాధలు లేకుండా సుఖసంతోషాలతో ఉంటారు. మంగళవారం, ఆదివారం మరియు అమావాస్య రోజులలో చేసే వీరభద్రపూజ అనేక ఫలితాలు ఇస్తుందని ఆగమశాస్త్రాలు చెబుతున్నాయి. ఈ స్వామిపూజతో సకలగ్రహ అరిష్టదోషాలు, దుష్టగ్రహపీడలు తొలగిపోతాయి. అదేవిధంగా సంతానం, ఐశ్వర్యం మొదలైన అనేక శుభఫలితాలు చేకూరుతాయి. ఈ పూజాదికాలలో పంచామృతాలతోనూ, బిల్వోదకం, కుంకుమోదకం, హరిద్రోదకం, భస్మోదకం, గంధోదకం, పుష్పోదకం, శుద్ధజలాలతో స్వామివారికి అభిషేకం నిర్వహించడం జరుగుతుంది.

# గిరిజన గ్రామాలలో గల ప్రజలను అప్రమత్తం చేసిన నాతవరం మండల అధికారులు



**కాపల్లి జిల్లా నాతవరం మండలం అక్టోబర్ 28 (అఖండ భూమి న్యూస్):** అనకాపల్లి జిల్లా నాతవరం మండలంలో గల గిరిజన పంచాయితీ సరుగుడు సుందరకోట గ్రామాలలో గల ప్రజలను తుఫాను నిమిత్తం నాతవరం మండల్ అధికారులు సురక్షిత ప్రాంతాలకు తరలించి వారికి పునరవాసం కల్పించి వసతి కల్పించి సురక్షితంగా ఉంచడం జరిగింది ఈ కార్యక్రమంలో రెవిన్యూ అధికారులు పోలీసు అధికారులు మండల పరిషత్ అధికారులు ఆశ వర్కర్లు అంగన్వాడీ వర్కర్లు గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు

# తుఫాను నేపథ్యంలో ప్రధాన డ్రైన్లలో పూడికలు తొలగింపు

జోరు వానలో పనులు పరిశీలించిన

శానిటరీ ఇనస్పెక్టర్ సిహెచ్ రమణారావు



**చిలకలూరిపేట అక్టోబర్ 28 (అఖండ భూమి న్యూస్):** మొంథా తుఫాన్ నేపథ్యంలో అప్రమత్తంగా ఉండాలని మున్సిపల్ కమిషనర్ పీ శ్రీహరిబాబు ఆదేశాల మేరకు, మంగళవారం నాడు శానిటరీ ఇనస్పెక్టర్ సిహెచ్ రమణారావు జోరువానలో సైతం వర్షపు నీరు నిల్వ ఉండకుండా ఉండేందుకు గడియారస్తంభం సెంటర్, కే బి.రోడ్డు లో ఉన్న ప్రధాన డ్రైన్లను జెసిబి తో పూడికలు తొలగింపుల కార్యక్రమం నిర్వహించారు. అనంతరం డివిజన్ పరిధిలోని పలు ప్రాంతాలను పరిశీలించారు ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ షేక్ రఫానీ సూచనల మేరకు కోమల విలాస సెంటర్. మెయిన్ రోడ్డు. శారద హైస్కూల్ రోడ్డు తదితర ప్రాంతాల్లో మురుగు కాల్వలను పరిశీలించి వర్షపు నీరు నిల్వ ఉండకుండా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు

# పేట పట్టణంలోని లోతట్టు ప్రాంతాలను పరిశీలించిన మునిసిపల్ చైర్మన్ షేక్ రఫాని




**చిలకలూరిపేట అక్టోబర్ 28 (అఖండ భూమి న్యూస్):** పట్టణంలోని మాజీ మంత్రి స్థానిక శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు ఆదేశాల మేరకు పట్టణంలో తుఫాన్ నేపథ్యంలో మున్సిపల్ చైర్మన్ షేక్ రఫాని పట్టణంలో ఆయా వార్డులను పర్యటిస్తున్నారు.దానిలో భాగంగా రూతుడైక్ మెన్ కాలనీ, ఓగేరు వాగు పరిసర ప్రాంతాల్లో ఉన్నటువంటి ప్రజలను అప్రమత్తం చేశారు. నరసరావుపేట రోడ్డు పక్కన ఉన్నటువంటి పలువురు ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలి వెళ్లాలని సూచించారు. 15 అవార్డు కౌన్సిలర్ జాలాది సుబ్బారావు మున్సిపల్ చైర్మన్ సహకారంతో పలువురు ప్రజలకు భోజనాలు ఏర్పాటు చేశారు.ఏదైనా ఇబ్బందులు ఉన్న యడల పురపాలక సంఘ కంట్రోల్ రూమ్ నెంబర్ కి 08647-253994కి గాని మునిసిపల్ కమీషనర్ కి గాని చైర్మన్ కు చేయవలసినదిగా ప్రజలకు విజ్ఞప్తి చేశారు

# ప్రకృతి వైపరీత్యంపట్ల జాగ్రత్తగా ఉండండి

గ్రామ సర్పంచ్ చెల్లి జ్యోతి రవికుమార్





**చెరుకుపల్లి అక్టోబర్ 28 (అఖండ భూమి న్యూస్):** రాష్ట్ర రెవిన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ ఆదేశాల మేరకు మొందా తుఫాన్ దాటికి కావూరు గ్రామంలో పునరావాస కేంద్రంలోగ్రామ సర్పంచి చెల్లి జ్యోతి రవికుమార్ మాట్లాడుతూ విపరీతంగా వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో అత్యవసర పరిస్థితుల్లో తప్ప వర్షంలో బయటకు వెళ్ళవద్దని తెలియజేశారు ఆహార సదుపాయం వైద్య సేవలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు అనవసర ప్రయాణాలు చేయవద్దని భారీ వర్షం లేదా ఈదురు గాలుల సమయంలో ప్రజలు స్తంభాలు లేదా చెట్ల కింద నిలబడవద్దని ముఖ్యంగా శిథిలవస్థకు చేరుకున్న ఇళ్లల్లో ఉండవద్దని వర్షం పడే సమయంలో సురక్షిత ప్రాంతాలకు వెళ్లాలని నిరంతరం ప్రజల అప్రమత్తంగా ఉండాలని ఏదైనా ప్రమాదకరంగా అనిపిస్తే వెంటనే సంబంధిత స్థానిక పరిపాలన అధికారులకు సమాచారం తెలియజేయాలని కోరినారు అధికారులు మరియు పంచాయతీ సెక్రెటరీ ఎం దోగేంద్ర మాట్లాడుతూ తుఫాను ప్రభావం తగ్గే వరకు అందరం అందుబాటులో ఉంటామని తెలియజేశారు పంచాయతీ సిబ్బంది మరియు విఆర్ఓ ఎం శివకుమార్ మరియు ప్రాథమిక ఉన్నత పాఠశాల హెచ్ఎం వనజాక్షి మరియు స్టాఫ్ మాస్టారు కె.వి రామ్మోహన్రావు కె బిజిలి మాస్టారు మరియు డ్వాక్రా యామినేటర్ సుందరమ్మ అంగన్వాడీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

అఖండ భూమి

బుధవారం 29-10-2025


## తుఫాన్ సహాయక చర్యల్లో మున్సిపల్ అధికారులు

పట్టణంలో విస్తృతంగా పర్యటిస్తున్న కమిషనర్ పీ శ్రీహరిబాబు...





**చిలకలూరిపేట అక్టోబర్ 28 (అఖండ భూమి న్యూస్) :** మొంథా తుఫాన్ నేపథ్యంలో అప్రమత్తంగా ఉండాలని ప్రజలకు అసౌకర్యం లేకుండా చర్యలు తీసుకోవాలని మాజీమంత్రి స్థానిక శాసన సభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు ఆదేశాల మేరకు మున్సిపల్ అధికారులు ప్రతిష్టమైన చర్యలు తీసుకున్నారు.పలువురు అధికారులను బృందాలు గా ఏర్పాటు చేసి శివారు ప్రాంతాలు లోతట్టు ప్రాంతాలు.టెయిల్ పాండ్ ప్రాంతాల్లో ఎప్పటికప్పుడు పరిశీలిస్తున్నారు. మున్సిపల్ కమిషనర్ పి శ్రీ హరి బాబు అన్ని ప్రాంతాలను పరిశీలించారు. అన్న క్యాంటీన్ లో ఆహార పదార్థాలు అందుబాటులో ఉంచాలని సూచనలు చేశారు. పారిశుధ్య పనులు నిరంతరం కొనసాగేలా చర్యలు తీసుకున్నారు.. నాలుగు చోట్ల పునరావాస కేంద్రాలు ఏర్పాటు చేసి తుఫాను ప్రభావం తగ్గేవరకు అందరూ అందుబాటులో ఉండాలని ఆదేశించారు.



**లోతట్టు ప్రాంతాల్లో డి.ఈ.ఈ అబ్దుల్ రహీం..**

పట్టణంలో సంజీవ నగర్,శాంతి నగర్.వడ్డిపాలెం,జిడ్డు కాలనీ, ఎన్టీఆర్ కాలనీ, అడ్డరోడ్డు సెంటర్ ప్రాంతాల్లో డ్రైన్లను మున్సిపల్ డి.ఈ.ఈ.అబ్దుల్ రహీం పరిశీలించారు.అదే విధముగా వర్షపు నీరు నివాస గృహాలలో చేరకుండా నీటిని తోడే మోటార్లను సిద్ధం చేశారు,సహాయక చర్యలకు కావలసిన ఏర్పాట్లు అన్ని చేసినట్లు వారు తెలిపారు,నాలుగు జీపులతో నీటిని తోడే సిబ్బంది.ఏఈ లు అందుబాటులో ఉన్నారని వారు పేర్కొన్నారు.

## మొంథా తుపాన్ నేపథ్యంలో రైతులు పలు జాగ్రత్తలు తీసుకోవాలి


-జిల్లా ఏడిఏ ఎన్ విజయకుమార్



**అక్టోబర్ 28 (అఖండ భూమి న్యూస్):** మొంథా తుఫాను ప్రభావం పట్ల రైతులు పలు జాగ్రత్తలు వహించాలని జిల్లా వ్యవసాయ శాఖ అధికారి ఎన్ విజయకుమార్ అన్నారు.కిర్లంపూడి మండలం రాజుపాలెం రైతు సేవా కేంద్రంలో మండల వ్యవసాయ శాఖ అధికారిణి నాగం సుధామాధురి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చేసిన రైతుల సమావేశానికి కాకినాడ జిల్లా వ్యవసాయ అధికారి ఎన్ విజయ్ కుమార్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా వ్యవసాయ అధికారి రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ తుఫాన్ కు తీసుకోవాల్సిన జాగ్రత్తలు రైతులకు వివరించారు.ఎక్కడైనా పొలాలు కోతకు సిద్ధంగా ఉంటే కోతలు నిలిపివేయవలసిందిగా తెలియజేసారు.మడుల్లో నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలన్నారు.ఎక్కడైనా చేలు గాలికి పడిపోయి ఉంటే పైకి లేపి కట్టలు కట్టుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో కూటమి నాయకులతో పాటు ఏఈఓ ఆకుల సురేష్,గ్రామ వ్యవసాయ సహాయకులు పార్వతి,రమ్య,మంజూష,పలువురు రైతులు పాల్గొన్నారు.

## అధికారులు కదిలిన జిల్ల బుడకల గ్రామంలో చర్యలు ప్రారంభం

అఖండ భూమి న్యూస్ ఎఫెక్ట్


SHOW CAUSE NOTICE

**దేవనకొండ అక్టోబర్ 28 (అఖండ భూమి న్యూస్):** అఖండ భూమి న్యూస్ లో ప్రచురితమైన కథనానికి ప్రభుత్వం వెంటనే స్పందించింది. సోమవారం నాటి అఖండ భూమి పేపర్‌లో "11:30 గంటలు అయినా సచివాలయ సిబ్బంది హాజరు కాకపోవడం, ప్రజలు ఇబ్బందులు పడడం" అనే శీర్షికతో వచ్చిన వార్త స్థానిక అధికారులను కదిలించింది. ఆ కథనం పై కలెక్టర్ గారు స్వయంగా దృష్టి సారించగా, ఎంపీడీవో జ్యోతి, తక్షణ చర్యలు చేపట్టారు. సచివాలయ పనితీరుపై ప్రజల నుండి వస్తున్న ఫిర్యాదులను పరిగణనలోకి తీసుకుని, కలెక్టర్ ఆదేశాల మేరకు ఎంపీడీవో సంబంధిత సచివాలయ సిబ్బందికి మెమోలు జారీ చేశారు. ఇకపై ఆలస్యంగా హాజరవుతే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రజల సేవ కోసం ఏర్పాటు చేసిన సచివాలయాలు సమయపాలనలో విఫలమవడం సహించబోదని ఎంపీడీవో స్పష్టం చేశారు. ఇకముందు ప్రతీ రోజు ఉదయం 10 గంటలకు సిబ్బంది హాజరుకావాల్సిందిగా ఆదేశాలు జారీచేశారు. తక్షణం సమయపాలనకు ప్రాధాన్యతనిస్తూ, ప్రజలకు అవాంతరాలు కలగకుండా చూడాలని సూచించారు. అఖండ భూమి న్యూస్ కథనానికి కలెక్టర్ కార్యాలయం, పంచాయతీ రాజ్ శాఖలో చర్చనీయాంశంగా మారింది. ప్రజలు కూడా మీడియా ప్రభావంపై సంతోషం వ్యక్తం చేస్తూ, "అఖండ భూమి న్యూస్ నిజమైన ప్రజా ధ్వని"గా అభినందించారు. ఈ ఘటనతో ఇతర సచివాలయాల సిబ్బందిలోనూ క్రమశిక్షణపై అవగాహన పెరిగింది. అఖండ భూమి న్యూస్ రిపోర్ట్ ద్వారా అధికార వ్యవస్థలో సత్వర స్పందన చోటు చేసుకోవడం ప్రజల్లో విశ్వాసం పెంచింది.

## మొంథా తుఫాను ప్రభావంతో విద్యుత్ అంతరాయం ఎమ్మెల్యే సత్యప్రభ చొరవతో పునరుద్ధరణ



**ప్రత్తిపాడు (అఖండభూమి న్యూస్ అక్టోబర్ 28):** మొంథా తుఫాను ప్రభావంతో నియోజకవర్గ వ్యాప్తంగా ఉదయం నుంచే ఈదురుగాలులు, వర్షాలు కురుస్తున్నాయి. ఈ వర్షాల కారణంగా అనేక ప్రాంతాల్లో లైన్లు దెబ్బతిని విద్యుత్ సరఫరా నిలిచిపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ముఖ్యంగా గ్రామాల్లో త్రాగునీటి సమస్య తీవ్రరూపం దాల్చింది. విద్యుత్ లేక మోటార్లు పనిచేయక, గ్రామాలకు నీటి సరఫరా నిలిచిపోయిన పరిస్థితి ఏర్పడింది. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే సత్యప్రభ విద్యుత్ శాఖ అధికారులతో నిరంతరం మాట్లాడారు. గ్రామాల్లో ప్రజలు ఇబ్బందులు పడకూడదనే దృఢసంకల్పంతో ఆమె తక్షణ చర్యలు తీసుకున్నారు. ఫలితంగా, విద్యుత్ అధికారులు అత్యవసర చర్యలు తీసుకుని దెబ్బతిన్న లైన్లను మరమ్మతు చేసి విద్యుత్ సరఫరాను దశలవారీగా పునరుద్ధరించారు. విద్యుత్ సరఫరా తిరిగి ప్రారంభమైన వెంటనే ఎమ్మెల్యే సత్యప్రభ పెదశంకర్లపూడి తన స్వగృహం నుంచే నాలుగు మండలాల ఎంపీడీవోలతో టెలిఫోన్ ద్వారా మాట్లాడారు. ప్రతి గ్రామంలో త్రాగునీటి సరఫరా సజావుగా సాగేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని వారికి ఆదేశాలు జారీ చేశారు. విద్యుత్ ఉన్నంతవరకు మోటార్లు వేసి ట్యాంకులు నింపి గ్రామ ప్రజలకు త్రాగునీరు అందించాలంటూ అధికారులకు సూచించారు.

## మోంథా తుఫాన్తో ప్రజలు ఎటువంటి ఆందోళన చెందవద్దు

టిడిపి నేత పర్వత సురేష్



**శంఖవరం, అక్టోబర్ 28 (అఖండ భూమి న్యూస్):** మోంథా తుఫాన్ ప్రభావం ప్రారంభమైన నైపద్యంలో ప్రజలు ఎటువంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, తుఫాన్ తగ్గే వరకు అన్ని శాఖల అధికారులు, సిబ్బంది అందుబాటులో ఉంటారని, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ప్రత్తిపాడు నియోజకవర్గం టిడిపి సీనియర్ నేత పర్వత సురేష్ అన్నారు. స్థానిక ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ ఆదేశాలతో మంగళవారం శంఖవరంలో పర్వత సురేష్, ఎంపీడీవో కిషోర్, తహసిల్దార్ తాతారావు, సచివాలయం సిబ్బందితో కలిసి గ్రామంలో ముంపుకు గురయ్యే ప్రాంతాలలో పర్యటించారు. ఈ సందర్భంగా పర్వత సురేష్ మాట్లాడుతూ తుఫాను ముప్పు ఎదుర్కొనేందుకు అంతా కలిసి రావాలని, ముందు జాగ్రత్తగా భాగంగా పెద బాపన్న దొర చెరువు గట్లకు ఇసుక బస్తాలతో రక్షణ చర్యలు చేపట్టామని, ఉపాధి హామీ పథకం ద్వారా ప్రధాన కాలవలు అభివృద్ధి చేయడానికి పనులు చేపడతామన్నారు. తుఫాన్ తో రానున్న రెండు రోజులు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున ప్రజలు జాగ్రత్తలు పాటించాలని, అత్యవసరమైతే తప్ప బయటకి రావద్దని సూచించారు. ముఖ్యంగా రైతులు వర్షాలు తగ్గేవరకు తమ పంటలను రక్షించుకోవడానికి జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.

# ప్రకృతి విపత్తుల నుంచి ప్రజల్ని కాపాడటంలో చంద్రబాబు తర్వాతే ఎవరైనా: మాజీమంత్రి ప్రత్తిపాటి

ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి లోకేశ్ మొంథా తీవ్రతను పర్యవేక్షిస్తూ, రాష్ట్రప్రజలకు చిన్న ఇబ్బంది లేకుండా పనిచేస్తున్నారు.

పట్టణ మరియు శివారు ప్రాంతాల్లో పర్యటించి సుగాలీ కాలనీ ప్రాంతవాసుల్ని పునరావాస కేంద్రానికి తరలించిన ప్రత్తిపాటి.

బస్సులు ఏర్పాటుచేసి ప్రజల్ని సురక్షితంగా సమీపంలోని పాఠశాలలకు తరలించి, భోజన వసతి కల్పించిన ప్రత్తిపాటి.

**చిలకలూరిపేట అక్టోబర్ 28 (అఖండ భూమి న్యూస్):** నియోజకవర్గంలో మొంథా తుపాను తీవ్రత దృష్ట్యా మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు మంగళవారం సాయంత్రం పట్టణంలో క్షేత్రస్థాయిలో పర్యటించి, ప్రజల సమస్యలు తెలుసుకున్నారు. వివిధ విభాగాల అధికారులు.. కూటమి నాయకులు, టీడీపీ శ్రేణులు.. అనుబంధ విభాగాల సభ్యులతో కలిసి 25వ వార్డు (జాగుపాలెం), 28వ వార్డు (కొండ్రుపాడు), సుగాలి కాలనీల్లో పర్యటించారు. సుగాలి కాలనీ, చుట్టుపక్కల ప్రాంతాల్లోని ప్రజల్ని సమీపంలోని మున్సిపల్ పాఠశాలకు బస్సుల్లో తరలించే ఏర్పాట్లు చేసిన ప్రత్తిపాటి.. ప్రజలకు స్వయంగా ఆహారం అందించి వారికి ధైర్యం చెప్పారు.

**తమకు ఏ కష్టం రాకుండా చంద్రబాబు**



**చూసుకుంటాడన్న ధైర్యంతో ప్రజలున్నారు...**

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలెవరూ ఆందోళన చెందాల్సిన పనిలేదని, ప్రభుత్వం.. అధికార యంత్రాంగం తుపాను పరిస్థితుల్ని ఎదుర్కోవడానికి సర్వ సన్నద్ధంగా ఉందని చెప్పారు. ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి లోకేశ్, మంత్రులు ఎప్పటికప్పుడు తుపాను తీవ్రతను గమనిస్తూ, ఆర్టీజీఎస్ ద్వారా ప్రజలకు అందాల్సిన సేవలు. సమస్యల పరిష్కారానికి తీవ్రంగా శ్రమిస్తున్నారని ప్రత్తిపాటి చెప్పారు. ముఖ్యమంత్రితో పాటు ఉపముఖ్యమంత్రి కూడా మొంథా తీవ్రతపై సమీక్షించి, అధికారులకు సూచనలు, సలహాలు అందిస్తున్నారన్నారు. ప్రజలకు కష్టమొస్తే చంద్రబాబు నాయుడు ఒక్కక్షణం కూడా ఆలస్యం చేయరని, గతంలో రాష్ట్రంలో సంభవించిన ప్రకృతి విపత్తులను ఎంత సమర్థవంతంగా ఎదుర్కొన్నారో తెలిసిందేనని, వాటి బారి నుంచి రాష్ట్రాన్ని, ప్రజల్ని కాపాడటంలో ఆయన తర్వాతే ఎవరైనా అని ప్రత్తిపాటి తెలిపారు. రాష్ట్రానికి, ప్రజలకు అండగా నిలిచే నాయకుడు ఉండగా ఎవరికీ ఏ కష్టం రాదని, ఆ నమ్మకం, ధైర్యంతోనే ఏపీ ప్రజలు నేడు మొంథా సంగతి చంద్రబాబు చూసుకుంటాడని ధీమాగా ఉన్నారని ప్రత్తిపాటి పేర్కొన్నారు. స్థానిక యంత్రాంగం ఈ రాత్రి మరింత అప్రమత్తంగా ఉండాలని, తుపాను తీరాన్ని సమీపించినందున ప్రభావం అధికంగా




ఉంటుందని ప్రత్తిపాటి సూచించారు. అర్ధరాత్రి కూడా ప్రజలకు అందుబాటులో ఉండి.. వారికి ఏ కష్టం రాకుండా చూద్దామని ప్రత్తిపాటి పిలుపునిచ్చారు. ప్రత్తిపాటి వెంట జనసేన ఇంచార్జి తోట రాజారమేష్, మార్కెట్ యార్డ్ చైర్మన్ షేక్ టీడీపీ కరీముల్లా, మున్సిపల్ చైర్మన్ షేక్ రఫాని, పట్టణ అధ్యక్షులు పఠాన్ సమాధ్ ఖాన్, ప్రధాన కార్యదర్శి మద్దుమాల రవి, మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ పిల్లి కోటేశ్వరరావు, మున్సిపల్ కమిషనర్ పతి శ్రీహరి బాబు, డిఇ అబ్దుల్ రహీమ్, మున్సిపల్ అధికారులు, టీడీపీ నాయకులు, వార్డు నాయకులు తదితరులున్నారు.

# రంపచోడవరం ఏరియా ఆసుపత్రి నిర్లక్ష్యం బహిర్గతం డాక్టర్లపై కఠిన చర్యలు తీసుకోవాలంటూ జాతీయ కమిషన్లకు ఫిర్యాదు




త్వరలో ఏరియా హాస్పిటల్ ముట్టడి బాపనమ్మ మృతి సంఘటనపై ఆగ్రహంతో కదిలే ఆదివాసి సంఘాలు

**రంపచోడవరం, అక్టోబర్ 28 (అఖండ భూమి న్యూస్):** అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం ఏరియా ఆసుపత్రిలో కొనసాగుతున్న వైద్యుల నిర్లక్ష్యం పట్ల ఆదివాసి సంఘాలు, ప్రజాసంఘాలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నాయి. ఇటీవల నర్సాపురం గ్రామానికి చెందిన బాపనమ్మ మరియు ఆమె బిడ్డ మృతి ఈ నిర్లక్ష్యానికి నిదర్శనమని పేర్కొంటూ, బాధిత కుటుంబం మరియు ఆదివాసి సంక్షేమ పరిషత్ ఆధ్వర్యంలో జాతీయ షెడ్యూల్డ్ తెగల కమిషన్, జాతీయ మానవ హక్కుల కమిషన్, జాతీయ మహిళా కమిషన్లకు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో ఆదివాసి సంక్షేమ పరిషత్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుంజ శ్రీను మాట్లాడుతూ, రంపచోడవరం ఏరియా ఆసుపత్రిలో డాక్టర్లు, సిబ్బంది విధుల్లో నిర్లక్ష్యం వహించడం వలన మాత-శిశు మరణాలు వరుసగా జరుగుతున్నాయని తీవ్రంగా విమర్శించారు. ఆయన పేర్కొంటూ ం "ఇంతటి ఘోర వైద్య నిర్లక్ష్యంపై కఠిన చర్యలు తీసుకునే వరకు పోరాటాన్ని ఉధృతం చేస్తాం" అని హెచ్చరించారు. గత వారం ఐటిడిఏ కార్యాలయం ఎదుట శాంతియుత నిరసన చేపట్టి, ప్రాజెక్టు అధికారికి బాపనమ్మ మరణానికి సంబంధించిన పూర్తి వివరాలతో లిఖిత పూర్వక ఫిర్యాదు సమర్పించినట్లు తెలిపారు. ఐటిడిఏ అధికారి విచారణ చేసి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారని, అదే విధంగా పోలీసు స్టేషన్‌లో కూడా ఫిర్యాదు చేసారని, పోలీసులు ప్రాజెక్టు అధికారుల నివేదిక ఆధారంగా చర్యలు తీసుకుంటామని తెలియజేశారని వివరించారు.

**కుంజ శ్రీను మరింతగా మాట్లాడుతూ**

డాక్టర్లు ఉదయం 11, 12 గంటలకు వస్తున్నారు. మధ్యాహ్నం 3%-%4 గంటలకే ఇంటికి వెళ్లిపోతున్నారు. ఈ సమయంలో ఎమర్జెన్సీ కేసులు వస్తే నర్సులు డాక్టర్ల స్థానంలో పని చేస్తున్నారు. ఇది మానవత్వానికి విరుద్ధం. ప్రజల ప్రాణాలతో ఆటలాడుతున్న ఈ నిర్లక్ష్య వైద్యులపై వెంటనే చర్యలు తీసుకోవాలి" అని మండిపడ్డారు. అలాగే ఆయన ప్రశ్నిస్తూ, "సరిగ్గా విధులు నిర్వర్తించని డాక్టర్లకు జీతాలు ఎందుకు ఇస్తున్నారు? డాక్టర్ల వృత్తి గౌరవాన్ని రంపచోడవరం ఆసుపత్రిలోని కొంతమంది నీరుగారుస్తున్నారు. ఆదివాసి రోగులను అంటరానివారిగా చూస్తున్నారు" అని తీవ్రంగా విమర్శించారు. తుఫాను ప్రభావం తగ్గిన వెంటనే, ఆదివాసి సంఘాలు, రాజకీయ పార్టీలు, ప్రజాసంఘాలు కలిసొచ్చి రంపచోడవరం ఏరియా ఆసుపత్రిని ముట్టడించనున్నట్లు ప్రకటించారు. "ఇది కేవలం నిరసన కాదు ం ప్రజల ప్రాణాలకు విలువ ఉందని ప్రభుత్వానికి గుర్తు చేసే ఉద్యమం. ఇప్పటివరకు డాక్టర్ల నిర్లక్ష్యంతో కుటుంబాలను కోల్పోయిన బాధితులు అందరూ ఈ ముట్టడిలో పాల్గొనాలి" అని


ADIVASI SAMKSHEMA PARISHATH ANDHRA PRADESH
Regd. No. 274/16

Date: 27-10-2025

To,
Smt. Vijaya Bharathi Sayani
Hon'ble Member, of
National Human Rights Commission,
Manav Adhikar Bhavan, Block-C, GPO Complex, INA
New Delhi 110023
Respected Madam,

Subject: Request for take action against medical staff and related medical Officials of Rampachodavaram Area Hospital, who were responsible for the death of Kotam Bapanamma @Kosu Bapanamma W/o Kotam Rajanna Dora and her new-born child, of Narsapuram village, Fokspeta Panchayat, Rampachodavaram Mandal, Alluri Seetha Ramaraju District, State of Andhra Pradesh.

Date: 27-10-2025

To,
Shri Jatothu Hussain Naayak Gaaru
Hon'ble Member,
National Commission for STs, Room No. 609, 6th Floor,
Loknayak Bhawan, Khan Market, New Delhi 110003
Respected Sir,

Subject: Request for take action against medical staff and related medical Officials of

Date: 27-10-2025

To,
Smt. Vijayak R. Rahatkar
Hon'ble Chairperson
National Commission for Women
Plot No 21, Jasola Institutional Area
New Delhi 110025
Respected Madam,

Subject: Request for take action against medical staff and related medical Officials of Rampachodavaram Area Hospital, who were responsible for the death of Kotam Bapanamma @Kosu Bapanamma W/o Kotam Rajanna Dora and her new-born child, of Narsapuram village, Fokspeta Panchayat, Rampachodavaram Mandal, Alluri Seetha Ramaraju District, State of Andhra Pradesh.

పిలుపునిచ్చారు. ఆయన వ్యాఖ్యానిస్తూ, "చాలా ప్రాంతాల్లో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు ప్రజల ప్రాణాలు కాపాడుతుంటే, రంపచోడవరం ఆసుపత్రి మాత్రం ప్రజలను చంపడంలో రికార్డు సృష్టిస్తోంది" అని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో ఆదివాసి సంక్షేమ పరిషత్ డివిజన్ అధ్యక్షుడు మోడిద నూకరాజు, డివిజన్ కోఆర్డినేటర్ పీతా ప్రసాద్, బాపనమ్మ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## నీట మునిగిన పంట పొలాలను పరిశీలించిన ఏవో జోకా అమృత




**ప్రత్తిపాడు, అక్టోబర్ 28 (అఖండ భూమి న్యూస్):** తుఫాన్ కారణంగా తడిచిన, నేలకొరిగిన వరి పంటలపై రైతులు 5 శాతం ఉప్పునీరు పిచికారి చేయాలని ప్రత్తిపాడు మండల వ్యవసాయ అధికారి అమృత తెలిపారు.మంగళవారం ప్రత్తిపాడు మండలంలోని పలు ప్రాంతాల్లో వరి పొలాలను ఆమె పరిశీలించారు.నేలకకొరిగిన పంటల పొలాలకు రైతులను ఉద్దేశించి పలు సూచనలు చేశారు ప్రధానంగా పొలంలో నీటిని అంతర్గత కాలువల ద్వారా తొలగించాలని అలాగే పొలంలో కాలువలు ఏర్పాటు చేసి నీటిని వెంటనే బయటకు పంపే మార్గాలు ఏర్పాటు చేయాలని రైతులకు సూచించారు.పంట పడిపోతే వరి పంట పడిపోయిన చోట్ల నిలబెట్టి కట్టాలని,తడిచిన వరి కంకులపై 5 శాతం ఉప్పు ద్రావణం (50గ్రా కల్లు ఉప్పు/ లీటరు నీటికి) కోసిన పనలపై పిచికారి చేయడంతో పంట పాడవకుండా ఉంటుందని వ్యవసాయ అధికారిణి జోకా అమృత తెలియజేశారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ సిబ్బంది,రైతులు తదితరులు పాల్గొన్నారు.

## ఏలేశ్వరం -అప్పన్నపాలెం వంతులను పరిశీలించిన ఎమ్మెల్యే సత్యప్రభ




**ప్రత్తిపాడు అక్టోబర్ 28 (అఖండ భూమి న్యూస్):** ఏలేశ్వరంబి అప్పనపాలెం వంతెనను ఎమ్మెల్యే సత్యప్రభ పరిశీలించారు. ఏలేశ్వరం మండలంలోని అప్పనపాలెం వంతెన ఐదు సంవత్సరాల క్రితం వచ్చిన భారీ వరదలకు కూలిపోయింది. అప్పటి నుండి ప్రజలు రాకపోకలలో ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ సమస్యను ఎమ్మెల్యే సత్యప్రభ అసెంబ్లీ వేదికగా ప్రస్తావించడమే కాకుండా, సంబంధిత మంత్రులను స్వయంగా కలిసి వంతెన పునర్నిర్మాణం అవసరాన్ని వివరించారు. తుఫాన్ నేపథ్యంలో ఏలేరు జలాశయం నుండి వరద నీరు విడుదల అవుతుండటంతో, వంతెనపై ఎలాంటి ప్రమాదాలు జరగకుండా అధికారులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ఎమ్మెల్యే ఆదేశాలు జారీ చేశారు. ప్రజల ప్రాణ భద్రత అత్యంత ముఖ్యమని, పరిస్థితి పూర్తిగా అదుపులోకి వచ్చేవరకు వంతెనపై రాకపోకలను నిలిపివేయాలని సూచించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సత్యప్రభ మాట్లాడుతూ, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తక్షణ భద్రతా చర్యలు చేపట్టాలని, వంతెన పునర్నిర్మాణ పనులను త్వరితగతిన ప్రారంభించే దిశగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. అధికారులతో కలిసి వంతెన పరిసర ప్రాంతాలను పరిశీలించి, అవసరమైన భద్రతా ఏర్పాట్లపై అధికారులకు పలు సూచనలు చేశారు .

## తుఫాన్ ప్రభావిత ప్రాంతాల్లో పర్యటించిన శాసనసభ్యులు గొల్లపల్లి శ్రీనివాస అశోక్






**యానం అక్టోబర్ 28 (అఖండ భూమి న్యూస్):** మొంథా తూఫాన్ ప్రభావిత ప్రాంతాల్లో యానం శాసనసభ్యులు గొల్లపల్లి శ్రీనివాస అశోక్ మరియు ప్రాంతీయ పరిపాలన అధికారి అంకిత్ కుమార్ తో విశృత పర్యటన చేసి పలుగ్రామాల్లో ప్రభుత్వం ఏర్పాటు చేసిన సురక్షిత ప్రాంతాల్లోని ఆరోగ్య కేంద్రాలు మరియు పలుగ్రామాలలో ఉన్న ఆశ్రయములు(షెల్టర్) లను పరిశీలించారు.. పలుప్రాంతాల్లో చెట్లు పడిపోవడం జరిగింది గొల్లపల్లి తక్షణమే స్పందించి నేషనల్ డిజాస్టర్ రెస్పాన్స్ ఫోర్స్ బృందం,అగ్ని మాపక సిబ్బంది మరియు విద్యుత్ శాఖ అధికారులతో సంఘటన జరిగిన ప్రాంతాలలో విరిగిపడిపోయిన చెట్లను తొలగించేలా కృషి చేయడం జరిగింది. ఈ పర్యటనలో ఎస్పీ - వరదరాజన్,డి.టి- జ్యోతివెంకటేశ్వర రావు,రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## వంటలమామిడి గ్రామస్థులకు ఆహారం పంపిణి

కోనాపురం సర్పంచ్ గుబ్బయి అప్పలమ్మ,




**అల్లూరి జిల్లా అనంతగిరి అక్టోబర్ 28 (అఖండ భూమి న్యూస్):** మండలం లో కోనాపురం పంచాయతీ చెందిన వంటలమామిడి గ్రామంలో మొంథా తుపాను ప్రభావం తో అతి భారీ వర్షం రావడంతో కొండా చర్యలు పడిపోవడం తో గ్రామస్తులకు కోనాపురం సర్పంచ్ గుబ్బయి అప్పలమ్మ సూపర్ సర్పంచ్ గుబ్బయి రఘునాద్ ఆధ్వర్యంలో శనివారం నాడు గ్రామస్తులకు చప్పడి ఎంపీపీ స్కూల్ లో ఉండడానికి సర్పంచ్ వంటలమామిడి గ్రామస్తులకు ఏర్పాటు చేసి వారికీ భోజనం ఏర్పాటు చేశారు, ఈ కార్యక్రమంలో ఎస్ ఐ శ్రీనివాసరావు సచివాలయం సిబ్బంది వార్డ్ మెంబెర్స్ గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ సుబ్రహ్మణ్యస్వామివారికి విశేష అభిషేకం

**శ్రీశైలం అక్టోబర్ 28 (అఖండ భూమి న్యూస్):** లోకకల్యాణం కోసం దేవస్థానం ఆలయప్రాంగణంలోని శ్రీసుబ్రహ్మణ్యస్వామి కుమారస్వామి వారికి విశేష పూజలను నిర్వహించడం జరిగింది. ప్రతి మంగళవారం మరియు కృత్తికానక్షత్రం, షష్ఠి తిథి రోజులలో శ్రీ సుబ్రహ్మణ్యస్వామి వారికి ఈ విశేషఅభిషేకం మరియు పూజాదికాలు దేవస్థానంసేవగా (సర్కారిసేవగా) నిర్వహించబడుతున్నాయి. కుమారస్వామివారికి పూజలు జరపడం వలన లోకకల్యాణమే కాకుండా ప్రతి ఒక్కరికి ఉద్యోగ, వ్యాపార, వ్యవహారాలలో ఆటుపోట్లు తొలగి ఆయా పనులు సక్రమంగా జరుగుతాయి. సుబ్రహ్మణ్యస్వామి అనుగ్రహంతో శత్రుబాధలు, గ్రహపీడలు, దృష్టి దోషాలు మొదలైనవి తొలగిపోతాయి. అలాగే సంతానం కోసం పూజించేవారికి తప్పక సంతానభాగ్యం లభిస్తుందని చెప్పబడుతోంది. ఈ అభిషేకానికి ముందుగా దేశం శాంతిసౌభాగ్యాలతో విలసిల్లాలని, ప్రకృతివైపరీత్యాలు



సంభవించకుండా సకాలంలో తగినంత వర్షాలు కురిసి, పంటలు బాగా పండాలని, పాడి సమృద్ధిగా ఉండాలని, జనులకు ఆయురారోగ్యాలు కలిగి వారికి అకాలమరణాలు రాకుండా ఉండాలని, దేశంలో అగ్నిప్రమాదాలు, వాహన ప్రమాదాలు మొదలైనవి జరగకుండా ఉండాలని, జనులందరూ సుఖశాంతులతో ఉండాలంటూ అర్చకస్వాములు సంకల్పాన్ని పఠించారు. తరువాత కార్యక్రమం నిర్విఘ్నంగా జరిగేందుకు మహాగణపతిపూజ జరిపించబడింది. అనంతరం శ్రీసుబ్రహ్మణ్యస్వామివారికి అభిషేకము, అర్చన తరువాత సుబ్రహ్మణ్యస్తోత్ర పారాయణలు చేయబడ్డాయి. సుబ్రహ్మణ్యస్వామి అభిషేకంలో స్వామివారికి పంచామృతాలైన పాలు,పెరుగు,తేనె,నెయ్యి, కొబ్బరి నీళ్ళు మరియు వివిధ పండ్ల రసాలతో అభిషేక కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ముఖ్యంగా వివిధ పండ్ల రసాలతో చేసే అభిషేకంతో ఎంతో ఫలితం ఉంటుందని ఆగమాలు చెబుతున్నాయి.

# ఎమ్మెల్యే పై ఫిర్యాదు చేసిన బిఆర్ఎస్ నాయకులు....




**యాదగిరిగుట్ట అక్టోబర్ 28. (అఖండభూమి న్యూస్):** అధికార దుర్వినియోగం, అక్రమాలకు పాల్పడుతున్న ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరుతూ మంగళవారం నాడు బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు కర్రె వెంకటయ్య పార్టీ నాయకులతో కలిసి యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట సిఐ భాస్కర్ కు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బిర్లా ఐలయ్య పై వస్తున్న అక్రమ ఆస్తుల ఆరోపణల దృష్టి మరల చెందుకే పార్లమెంటు సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి సోమవారం నాడు హరీష్ రావు పై పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారని ఆరోపించారు. ఎమ్మెల్యే స్వగ్రామమైన సైదాపురం, మాసాయిపేట గ్రామ రెవెన్యూ పరిధిలోని సర్వే నెంబర్ 726లో సుమారు 15 ఎకరాల భూమిని రైతులను మోసం చేసి రక్త వెంచర్కు విక్రయించారని ఆరోపించారు. సదర్ వెంచర్ నిర్వాహకులు ఆ స్థలాన్ని ప్లాట్లు చేసి విక్రయిస్తామని కొనుగోలుదారులను మోసం చేశారని అన్నారు. ఆ వెంచర్లో ఎలాంటి అభివృద్ధి చేయకుండా ఉండడంతో కొనుగోలుదారులు తమ ప్లాట్లు ఎక్కడ ఉన్నాయో తెలియని పరిస్థితి నెలకొన్నదని చెప్పారు. ఎమ్మెల్యే చేసిన మోసంతో కొనుగోలుదారులు ప్లాట్లు దొరకక పడుతున్న ఇబ్బందులపై విచారణ చేపట్టి, కొనుగోలు దార్లకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. రాజపేట మండలంలోని చెల్లూరు గ్రామంలో సర్వేనెంబర్ 326 లో 60 ఎకరాల సీలింగ్ భూమిని ఎలాంటి డాక్యుమెంట్ లేకుండా అక్రమంగా తన పేరున మార్చుకున్నారని ఈ సందర్భంగా ఆయన పోలీసుల దృష్టికి తీసుకెళ్లారు. ఇటీవల ఎమ్మెల్యేగా ఎన్నికైన అనంతరం సుమారు 200 కోట్ల రూపాయల విలువ చేసే 100 ఎకరాల భూములను అక్రమ మార్గంలో సంపాదించారని ఆరోపించారు. తుర్కపల్లికి చెందిన సాధారణ వ్యక్తి ఏసీబీ ఆదాయ పనుల శాఖ అధికారులకు ఫిర్యాదు చేశారని గుర్తు చేశారు. ఈ విషయంపై సమగ్ర విచారణ జరపాలని డిమాండ్ చేశారు. బొమ్మలరామారం మండలంలోని రంగాపూర్ గ్రామ రెవెన్యూ పరిధిలోని సుమారు 20 ఎకరాల భూమిని వివాదం ఉండగా ఆయన తనకు అనుకూలంగా మార్చుకున్నారనే ఆరోపణలు ఉన్నాయని తెలిపారు. రాజపేట మండలంలోని చెల్లూరు గ్రామంలో ఎలాంటి పరిపాలన అనుమతులు, గ్రామపంచాయతీ తీర్మానం లేకుండానే ప్రశం నిర్మాణం చేపట్టారని ఆ గ్రామ ప్రజలు ఆరోపిస్తున్నట్లు గుర్తు చేశారు. హైదరాబాదులోని ఉప్పల్ చెరువు కట్ట దగ్గర ఎకరం భూమి, నాగోల్ లోని 13 కోట్ల భవనం, బంజర హిల్స్లోని 13 కోట్ల విల్లాస్ తదితర స్థిరాస్తులు ఎలా కొనుగోలు చేశారని ప్రశ్నించారు. సాంబార్ కొండ కింద నిర్మాణంలో ఉన్న పార్కింగ్, చెరువు, తెలిపారు ప్రాంతంలో మట్టి కాంట్రాక్టర్లకు డబ్బులు చెల్లించకుండా అక్రమాలకు పాల్పడి సుమారు 50 కోట్ల రూపాయలను అప్పనంగా స్వాహా చేశారని ఆరోపించారు. ఎమ్మెల్యే అక్రమాలపై సమగ్ర విచారణ జరిపి నిజాలు ప్రజల ముందు బయట పెట్టాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండోస్ చైర్మన్ ఇమ్మడి రామిరెడ్డి, నాయకులు మిట్ట వెంకటయ్య, కసావు శ్రీనివాస్, పట్టణ ప్రధాన కార్యదర్శి బాపట్ల నరహరి, పేరుపల్లి సత్యనారాయణ, కోన్యాల నరసింహారెడ్డి, అశోక్, తదితరులు పాల్గొన్నారు....

# యువతకు రాజ్యాంగం కల్పించిన ఉపాధి హక్కును కాలరాస్తున్న పాలకులు

కార్పొరేట్ సంస్థలకు దేశ సంపదను దోచిపెడుతున్న చరిత్ర మోడీ ప్రభుత్వానిదే.....

భీమా సొమ్మును ఆదానికి దానధర్మం చేయడం సమంజసం కాదు....

ఏఐవైఎఫ్ రాష్ట్ర కార్యదర్శి కల్లూరు....









**భువనగిరి అక్టోబర్ 28. (అఖండభూమి న్యూస్):** భారత రాజ్యాంగం కల్పించిన ఉద్యోగ, ఉపాధి హక్కును కాలరాస్తున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై యువత ఉద్యమించాలని ఏఐవైఎఫ్ రాష్ట్ర కార్యదర్శి కల్లూరు ధర్మేంద్ర పిలుపునిచ్చారు. మంగళవారం నాడు యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలోని ఏఐవైఎఫ్ జిల్లా కౌన్సిల్ సమావేశం జిల్లా అధ్యక్షులు ఎల్లంకి మహేష్ అధ్యక్షతన జరుగగా ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం కార్పొరేట్ శక్తులకు దేశ సంపదను దోచిపెట్టి చరిత్రలో నిలిచిందని ఆరోపించారు. బిజెపి విధానాలు దేశానికి అత్యంత ప్రమాదకరమని ఆందోళన వ్యక్తం చేశారు. పేద ప్రజలు తమ జీవిత బీమా సొమ్ము 33 వేల కోట్ల రూపాయల డిపాజిట్లు చేస్తే, నరేంద్ర మోడీ అత్యంత సన్నిహితుడు ఆదాని కంపెనీ సంక్షేమం నుండి రక్షించేందుకు కేటాయించడమే నరేంద్ర మోడీ ప్రభుత్వం కార్పొరేట్ శక్తుల ముందు మోకరిల్లింది అనడానికి నిదర్శనమని అన్నారు. ప్రధాని మోడీ పరిపాలనలో దేశం తిరోగమనానికి వెళ్లిందని చెప్పారు. కేవలం ప్రసంగాలు, మాటలు తప్పితే ఆయన చేతలతో ప్రజలకు చేసింది ఏమీ లేదని ఆరోపించారు. కేంద్రంలో అధికారంలో ఉన్న నరేంద్ర మోడీ ప్రభుత్వం గడిచిన 12 సంవత్సరాల కాలంలో పదా కార్పొరేట్ సంస్థలకు 15 లక్షల కోట్ల రూపాయల దేశ సంపదను అక్రమంగా దోచిపెట్టి, నీచ చరిత్రను మూటగట్టుకున్నారని ధ్వజమెత్తారు. గతంలో బడా కార్పొరేట్ శక్తులు ప్రభుత్వానికి 37% పన్ను కడితే ప్రస్తుత బీజేపీ ప్రభుత్వ హయాంలో దానిని 16 శాతానికి తగ్గించాలని తెలిపారు. ఈ విధానాల కారణంగా దేశ సంపదకు తొమ్మిది లక్షల కోట్ల రూపాయల నష్టం వాటిల్లిందని అన్నారు. బడా కుబేరులకు అదేచ్ఛగా రాయితీలు ప్రకటించి, సామాన్యుల జీవన పరిస్థితులను దేశవ్యాప్తంగా అత్యంత దుర్భర స్థితికి తీసుకువచ్చిన చరిత్ర నరేంద్ర మోడీ ప్రభుత్వానిదేనని దుయ్యబట్టారు. మోడీ నూట నలభై కోట్ల ప్రజానీకానికి ప్రధానమంత్రి కాదని అన్నారు. ఆయన కేవలం ఒక శాతం ఉన్న దేశంలోని నల్ల కుబేరులకు మాత్రమే ప్రధానమంత్రిగా పనిచేస్తున్నారని ఆరోపించారు. మోడీ ప్రభుత్వానికి ప్రజలపై చిత్తశుద్ధి ఉంటే దేశంలో ప్రభుత్వ రంగ సంస్థలను మూసివేస్తూ, కార్పొరేట్లకు రెడ్ కార్పొరేట్ ఎందుకు పరుస్తున్నారు బహిరంగ ప్రకరణ చేయాలని డిమాండ్ చేశారు. మోడీ ప్రభుత్వ విధానాలను ఏఐవైఎఫ్ జాతీయ స్థాయిలో యువజన, ప్రజల పక్షాన నిలబడి పోరాటాలు చేస్తుందని తెలిపారు. ఉద్యోగ హక్కును ప్రతి నిరుద్యోగి ఇచ్చేవరకు ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో పోరాటాలు నిర్వహిస్తామని స్పష్టం చేశారు. సిపిఐ జిల్లా కార్యదర్శి యానాల దామోదర్ రెడ్డి మాట్లాడుతూ అవినీతి, అక్రమాలపై యువత నిరంతరం పోరాటాలు నిర్వహించాలని పిలుపునిచ్చారు. 100 సంవత్సరాల సిపిఐ పార్టీ త్యాగాలను ప్రజల్లోకి తీసుకువెళ్లేందుకు యువత ముందుకు వచ్చి, సమ సమాజ స్థాపన నిర్మాణం కోసం కృషి చేయాలని సూచించారు. ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి పేరబోయిన మహేందర్ మాట్లాడుతూ జిల్లాలో ఉపాధి కల్పన కేంద్రాలు నామమాత్రంగా పనిచేస్తున్నాయని ఆరోపించారు. ఉపాధికి అవసరమయ్యే నైపుణ్య శిక్షణ కేంద్రాలను ఏర్పాటు చేసి, ఆయా రంగాలలో ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు ప్రభుత్వం కృషి చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ హాస్పిటల్లో పనితీరుపై సర్వేలు నిర్వహించి, ప్రజలకు మెరుగైన వైద్యం పొందేందుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యనిర్వాహక అధ్యక్షులు కొండూరి వెంకటేష్, జిల్లా నాయకులు ఎండి నయీమ్, బద్దుల శ్రీనివాస్, సుద్దాల సాయికుమార్, బెల్లి శ్రీకాంత్, నరసింహ చారి, అల్లంశెట్టి వెంకటేష్, విజయ్, భాను కృష్ణ, కంబాల వెంకటేష్, తోటకూరి శ్రీకాంత్, అనంతుల నరసింహా, తదితరులు పాల్గొన్నారు....

# శీతలావస్థలో శివాలయాలు ప్రభుత్వమే కాపాడాలి!





క్షుద్ర పూజలతో భక్తి కేంద్రాలు భ్రష్టుపట్టిన దుస్థితి

పునరుద్ధరణకు శ్రీకారం చుట్టాలని భక్తుల విజ్ఞప్తి

**కర్నూలు / నంద్యాల, అక్టోబర్ 28 (అఖండ భూమి న్యూస్):** ఉమ్మడి కర్నూలు జిల్లాలోని అనేక శివాలయాలు, దేవాలయాలు ప్రస్తుతం శీతలావస్థలోకి చేరి భక్తి క్షేత్రాలుగా కాకుండా నిర్జన ప్రదేశాలుగా మారిపోయాయి. ఒకప్పుడు భక్తుల సందోహంతో కళకళలాడిన ఈ ఆలయాలు ఇప్పుడు అడవుల మధ్య, గడ్డి గుంపుల్లో మరుగునపడిపోతున్న దుస్థితి నెలకొంది. భక్తులు చెబుతున్నట్లుగా, కొన్ని ప్రాంతాల్లో క్షుద్ర పూజలు, అసాంఘిక కార్యకలాపాలు జరగడం వల్ల ప్రజలు భయభ్రాంతులకు గురై ఆలయాలను దూరం పెడుతున్నారు. ఈ కారణంగా ఆ పవిత్ర క్షేత్రాలు భక్తి రహితంగా మారిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రహదారి మార్గాలు లేకపోవడం, నిర్వహణ లోపించడం, పూజారుల కొరత వంటివి కూడా దేవాలయాల అభివృద్ధికి అడ్డంకిగా మారాయి. భక్తులు ప్రభుత్వం దృష్టి సారించి, శీతలావస్థలో ఉన్న దేవాలయాలను గుర్తించి పునరుద్ధరణ చర్యలు చేపట్టాలని, రహదారి మార్గాలను సక్రమంగా అభివృద్ధి చేయాలని కోరుతున్నారు. అలాగే, ఈ పవిత్ర స్థలాల్లో అసాంఘిక కార్యకలాపాలు జరగకుండా కఠిన చర్యలు తీసుకోవాలని కూడా ప్రభుత్వాన్ని కోరుతున్నారు. శివాలయాల పునరుజ్జీవనానికి శ్రీకారం చుట్టి, భక్తి వాతావరణం తిరిగి నెలకొల్పే దిశగా ప్రభుత్వం ముందుకు రావాలని భక్తులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

# క్రికెట్ పోటీలలో రాష్ట్రస్థాయికి సాధన స్కూల్ విద్యార్థి ఎంపిక



**తుగ్గలి అక్టోబర్ 28 (అఖండ భూమి న్యూస్):** తుగ్గలి సాధన స్కూలు నందు విద్యార్థి అక్రమ్ క్రికెట్ పోటీలలో రాష్ట్రస్థాయికి ఎంపిక అయ్యారు. పత్తికొండలో జరిగినటువంటి అండర్ 14 క్రికెట్ పోటీలలో భాగంగా పాల్గొని రాష్ట్రస్థాయికి విక్రమ్ ఎంపిక కావడం చాలా సంతోషమని ప్రధానోపాధ్యాయుడు దండు భాస్కర్ యాదవ్ సంతోషం వ్యక్తం చేశారు. మరిన్ని విజయాలు సాధించి స్కూలుకు మండలానికి మంచి పేరు తేవాలని ఉపాధ్యాయులు విద్యార్థిని ,విద్యార్థులు విద్యార్థికి తెలియజేశారు.

# డౌనురు రోడ్డులో అడ్డంగా పడ్డ చెట్లును తొలగించిన పోలీసులు

కొయ్యూరు సీఐ శ్రీనివాసరావు, ఎస్ఐ కిషోర్ వర్మ










**కొయ్యూరు అల్లూరి జిల్లా అక్టోబర్ 28 (అఖండ భూమి న్యూస్):** బంగాళాఖాతంలో ఏర్పడిన తుఫాను కారణంగా మండలంలో డౌనురు సమీపంలో రోడ్డుకు అడ్డంగా పడ్డ చెట్లను కొయ్యూరు పోలీసులు తొలగించి ట్రాఫిక్కు అంతరాయం లేకుండా చేశారు. రోడ్డుకు అడ్డంగా చెట్లు నర్సీపట్నం చింతపల్లి రహదారిలో పడిపోయి ప్రయాణికులకు తీవ్ర అంతరాయం కలుగుతున్న విషయం తెలుసుకున్న కొయ్యూరు ఎస్సై కిషోర్ వర్మ తన సిబ్బందిని పంపించి వాటిని సహకారంతో తొలగించారు. దీంతో ఈ రహదారి గూండా ప్రయాణించే ప్రయాణికులకు చేశారు. అదేవిధంగా కొయ్యూరు ఎస్ఐ కిషోర్ వర్మ సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ రాజేంద్రపాలెం గ్రామంలోమాట్లాడుతూ తుఫాన్ నేపథ్యంలో అనవసరంగా ఎవరు బయటకు తిరుగువద్దని సూచించారు. తుఫాను తీరం దాటే దగ్గర పడిందని అనవసరంగా ప్రయాణాలు చేయకుండా రోడ్లపై తిరగరాదని సూచించారు. ప్రాణ నష్టం జరిగితే ఎవరు తీసుకురాలేరని. అన్నారు ముఖ్యంగా ఆటో డ్రైవర్ జీప్ డ్రైవర్లకు నేటి నుండి ఈ నెల 29 సాయంత్రం వరకు వాహనాలను తిప్పకుండా ఉండాలని కోరారు అలాగే ఎవరికైనా ఎక్కడైనా ఎటువంటి సమస్యలు ఏర్పడిన కొయ్యూరు సీఐ కానీ ఎస్సై గాని తెలియజేయాలని కోరారు అలాగే కొండ చర్యలు విరిగిపడిన ఏ ప్రాంతంలోనైనా రోడ్డుకు అడ్డంగా చెట్లు పడిన గెలిచిన వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని విజ్ఞప్తి చేశారు. అలాగే ప్రజలు పురాతన ఇండ్లలో ఉండకుండా అక్కడికి దగ్గర్లో ఉన్న షెల్టర్లకు వెళ్లవలసిందిగా సూచించారు. అనంతరం చింతాలమ్మ ఘాట్ రోడ్లో కొండ చర్యలు గతంలో విరిగిపడిన ప్రాంతాలను సందర్శించారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన మార్కెట్ కమిటీ చైర్మన్



**తుర్కపల్లి అక్టోబర్ 28. (అఖండభూమి న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా తుర్కపల్లి మండలంలోని దత్తాయపల్లి గ్రామంలో ఐకెపి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని మంగళవారం నాడు ఆలేరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ అయినాల చైతన్య మహేందర్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ దాన్యం విక్రయ కేంద్రానికి వచ్చే రైతులకు అన్ని రకాల సౌకర్యాలు కల్పించాలని నిర్వాహకులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు....

# భవిష్యత్తు కోసం బంగరు బాటలు వేయాలి



మనం ఆశ కొసం పనిచేస్తే ఆందోళన అలజడి ఆవేశం ఆక్రందనకు వేదికమౌతాం ఆశయశం కోసం పనిచేస్తే ఆదర్శంగా నిలుస్తాం ఆశించిన చోట ఆనందం ఉండదు శాసించిన చోట సంతోషం ఉండదు కృషి లేని చోట సంపద ఉండదు సమాజ హితం మన అభిమతమౌతే సమాజానికి మార్గదర్శం అవుతాం స్ఫూర్తిగా నిలుస్తాం స్వార్థం మాని త్యాగం చేస్తే తర తరాలకు తరగని పెన్నిధి అవుతాం ప్రభావ శీలమైన మన వ్యక్తిత్వంతో ప్రజాసేవలో తరిస్తేజాతికి రత్నం అవుతాం మమత సమత సౌహార్దత సంఘీభావం మన జీవనశైలి అవుతే సమాజానికి వెలుగు అవుతాం చరిత్ర లో నిలిచిపోతాం చిరస్మరణీయులుగా మిగిలిపోతాం ఆత్మీయత అభిమానం ఆప్యాయత అవగాహన ఆదరణ మనచిరునామా అవుతే అందరికి భందువుఅవుతాం మార్గదర్శులమై అభివృద్ధి పురోభివృద్ధికిఅడ్డా అవుతాం మంచిని పెంచి వంచన తుంచి చేతనను పెంచి ప్రేమను పంచిద్వేషం మోసం మాని సహనం సమన్వయం సమభావం అనే పునాదుల పై ప్రగతిశీల సమాజ స్థాపనకు ఉపక్రమిద్దాం అభివృద్ధి సమాజ ఉద్ధరణేఉద్దేశమైతే ఉజ్వల భవిష్యత్తుకు మానవీయ విలువలకు మనమే ప్రథాతలమౌధాం ఉత్తమ విలువల తోఉన్నత స్థాయిలో రాణించి బంగారు భవితకు బాటలు వేద్దాం మెరుగైన సమాజ నిర్మాణానికి పాటుపడుతాం నేదునూరి కనకయ్య అధ్యక్షులు సామాజిక ఆర్థిక అధ్యయన వేదిక తెలంగాణ ఎకనామిక్ ఫోరం హైదరాబాద్జి 9440245771

# నవంబర్ 10వ తారీకు నుంచి జరగబోయే జనగణన, గృహగణనతో పాటు కులగణన కూడా చేపట్టాలని డిమాండ్ చేసిన ఆంధ్రప్రదేశ్ బీసీ సంక్షేమ సంఘం పల్నాడు జిల్లా కార్యవర్గం.



**అక్టోబర్ 28 (అఖండ భూమి న్యూస్):** పల్నాడుజిల్లా బీసీ సంక్షేమ సంఘం కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో రాష్ట్ర అధికార ప్రతినిధి బాదుగున్నల శ్రీనివాస్ మాట్లాడుతూ ఇటీవల ఎలక్ట్రానిక్ మీడియా మరియు ప్రింట్ మీడియాలో వెలువడిన వార్త నవంబర్ పదో తారీకు నుంచి జరగబోయే జనగణన మరియు గృహగణనతో పాటు కులగణన కూడా చేపట్టాలని మీడియా సమావేశంలో ఆంధ్రప్రదేశ్ బీసీ సంక్షేమ సంఘం తరఫున డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధికార ప్రతినిధి బాదుగున్నల శ్రీనివాస్, యువజన విభాగం అధ్యక్షులు సుతారం విశ్వేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి దమ్మాటి మల్లికార్జున, కార్యదర్శులు తన్నీరు వెంకటేశ్వర్లు, గార్లపాటి ప్రసన్నకుమార్, ఆఫీస్ ఇంచార్జ్ బత్తుల వీర వెంకట రాజశేఖర్ మరియు తదితరులు పాల్గొన్నారు.

Editor, Printed, Published and Owned by"MASAPOGU ESWARAIAH ,"DOOR NO 12, BLOCK 5, PAPIREDDY COLONY, RAJEEV GRUHA KALPA, CHANDA NAGAR, HYDERABAD, RANGAREDDY, TELANGANA - 500019, "Printed at VSAR PUBLICATIONS, 91/4-31-3-1B, BALAJINAGAR, KURNOOL, ANDHRA PRADESH - 518006,TGTEL/25/A3217, E-mail : akhandabhoomitelugudaily@gmail.com, Cell : +91 9440912389, 9490315559